ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

బుధవారం 11, అక్టోబర్ 2023 16 పేజీలు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు

అక్రమ నగదు, మద్యం పంపిణీపై నిఘా

కొత్తగూడెంలో రూ.I.20 లక్షల నగదు సీజ్




వివరాలు లోపలి పేజీల్లో...




# ట్రబుల్ షూటర్

## కాంగ్రెస్ ఎత్తులకు వద్దిరాజు పై ఎత్తులు

హస్తం ఆశలను ఆవిరిచేస్తున్న ఎంపీ రవిచంద్ర

ఇల్లందు, కొత్తగూడెంలో బీఆర్ఎస్‌కు పెద్దన్న పాత్ర

ఓటమి ఖాయమన్న చోట మెరుగుపడుతున్న విజయావకాశాలు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :

ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెద్ద దిక్కయ్యారు. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేస్తున్నారు. ఓ వైపు ప్రత్యర్థి పార్టీలను కట్టడి చేస్తూనే మరో వైపు పార్టీ విజయావకాశాలను మెరుగు పరుస్తూ ట్రబుల్ షూటర్‌గా మారిపోయారు. అభ్యర్థుల ఎంపికపై క్యాడర్‌లో అసంతృప్తి ఉన్నప్పటికీ అందరినీ ఒక బాట పట్టించడంలో తన ట్రబుల్ షూటర్ మార్క్‌ను చూపించారు. స్థానిక నేతల స్వయంకృతాపరాధాలను హస్తం పార్టీకి అస్త్రాలుగా మారిన వేళ రెండు నియోజకవర్గాల ఇంచార్జ్‌గా రవిచంద్రను బీఆర్ఎస్ అధిష్టానం బ్రహ్మాస్త్రంగా వాడటం కారు పార్టీకి కలిసొచ్చే అంశంగా మారింది.

2వ పేజీలో...



16లో..

## నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:

నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీస్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీమ్, వీడియో సర్వెలెన్స్ టీమ్, వీడియో వ్యూయింగ్ టీమ్, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎన్నికల్లో విధులు కేటాయించిన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## శీతల విష పానీయం

కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్ విక్రయాలు

రూ.కోట్లలో అక్రమ వ్యాపారం

అశ్వారావుపేటలో చెలరేగిపోతున్న మాఫియా

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

ఫుడ్‌సెక్యూరిటీ తనిఖీలెక్కడ

అశ్వారావుపేట–ప్రభాతవార్త




2లో...

రెస్టారెంట్‌కి వెళితే కూల్‌డ్రింక్ పీలుస్తూ బిర్యానీ తినడం ఫ్యాషన్. ఇలా చేయకపోతే చుట్టూ చూస్తున్న వారిముందు అవమానంగా భావించేంత దీనస్థితి చాలామందిది. కాస్త ఎండనపడ్డామంటే మనసంతా దీనిమీదకే. ఏ దుకాణంలో చూసినా రకరకాల కంపెనీల వారు తాము స్వయంగా సమకూర్చే రిఫ్రిజిరేటర్లలో అందంగా అమర్చిన బాటిళ్ళు




16లో.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించండి

ఎన్నికల నిబంధనలకు ప్రతి ఒక్కరూ లోబడి ఉండాలి

సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఈవీఎంల భద్రత

రఘునాథపాలెం గిడ్డంగుల్లో కౌంటింగ్

బెల్ట్‌షాపులు తెరిచే వారిపై కఠిన చర్యలు

విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

# ట్రబుల్ షూటర్

(మొదటి పేజీ తరువాయి..)

మితిమీరిన కుటుంబ సభ్యుల జోక్యంతో ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాల్లో కారు పార్టీకి కళంకంగా మారినప్పటికీ సిట్టింగ్‌లకే తిరిగి అధిష్టానం టిక్కెట్లు కేటాయించింది.. అధిష్టాన నిర్ణయంతో ఈ రెండు నియోజకవర్గాల్లో ముఖ్యంగా క్యాడర్‌లో సైతం వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దీంతో ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ ఎన్నికలకు ముందే ఈ రెండు స్థానాలను తన ఖాతాలో వేసుకున్నట్లుగా భావించింది. బీఆర్ఎస్ అసంతృప్తులను కాంగ్రెస్‌లో చేర్చుకునేలా రాయబారాలు కూడా ఆరంభించింది. ఈ నేపథ్యంలో ఈ రెండు నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించిన బీఆర్ఎస్ అధిష్టానం ఇంచార్జ్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను నియమించింది. తక్షణమే ఆ రెండు నియోజకవర్గాల బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకున్న వద్దిరాజు అకొదినద సమయంలోనే కీలక మార్పులు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు.

ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గంలో అభ్యర్థి మార్పు కోరుతూ సొంత పార్టీ నేతలే పంచాయతీ పెట్టడం, కొత్తగూడెంలో కీలక నేతలు పార్టీని వీడే పరిస్థితులు రావడంతో వద్దిరాజు వ్యూహాత్మకంగా వ్యవహరించిన తీరు అధిష్టానాన్ని సైతం అబ్బురపరిచింది. ఇటు ఇల్లందులో అసంతృప్తుల జ్వాలను ఆర్పుతూనే అటు కొత్తగూడెంలో నేతలు కారు దిగకుండా కట్టడి చేయడం ద్వారా తన రాజకీయ పరిణితిని చాటుకున్నారు.

ప్రధానంగా బీఆర్ఎస్ కీలక నేత కాసుల వెంకట్‌కు కాంగ్రెస్ గాలం వేయడంతో పాటు అతనితో ఆ పార్టీ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్చలు కూడా జరిపారు. కాగా తెల్లవారితే వెంకట్ కాంగ్రెస్ పార్టీలో చేరనుండగా పరిస్థితులను ముందే పసిగట్టిన వద్దిరాజు నేరుగా రంగంలోకి దిగారు. కాసుల వెంకట్‌తో పాటు అతని అనుచరులతో మాట్లాడటమే కాక వారిని నేరుగా కేటీఆర్‌తో కలిపి భవిష్యత్‌కు సంబంధించి వారికి భరోసా కూడా ఇప్పించగలిగారు. దీంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి. మరోవైపు ఇల్లందులో కీలక నేతగా ఉన్న మడత వెంకట్ గౌడ్‌ను బీఆర్ఎస్‌లోకి తీసుకువచ్చేందుకు వద్దిరాజు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కేటీఆర్ సమక్షంలో వెంకట్‌గౌడ్‌కు బీఆర్ఎస్ కండువా కప్పించడం ద్వారా ఇల్లందులో విజయవకాశాలను మరింత మెరుగుపరచగలిగారు.

దీంతో ప్రస్తుతం ఈ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలంతా సర్దుకుంటున్న సమయంలో ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ల పంచాయతీ ఆరంభమైంది. కాంగ్రెస్‌లో నెలకొన్న వర్గపోరు, సీట్ల పంచాయతీని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు కూడా వద్దిరాజు వ్యూహాత్మకంగా ఎత్తుగడలు వేస్తుండటంతో హస్తం పార్టీకి మరింత ఇబ్బందిగా మారే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ నిన్నటి వరకు వద్దిరాజును ఒక వ్యాపార దిగ్గజంగానే చూసిన ప్రత్యర్థి పార్టీల నేతలకు ఇప్పుడు తనలో పరిణితి చెందిన రాజకీయ వ్యూహకర్త కూడా కనిపించడంతో పాటు కొరకరాని కొయ్యగా మారడం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడని వ్యవహారంగా మారింది.

## అక్రమంగా నిల్వవున్న మద్యం స్వాధీనం

రఘునాథపాలెం అక్టోబర్ 10, ప్రభాతవార్త :



అక్రమంగా నిల్వవున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన సంఘటన ఇది. రఘునాథపాలెం సిఐ కరపటి శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన మెరుపు దాడుల్లో మద్యం పట్టుబడింది. పువ్వాడ ఉదయ్‌నగర్ కాలనీలో ప్రసాద్ అనే వ్యక్తి వద్ద నుండి సుమారు. రు.20వేలు విలువచేసే బీర్లు, లిక్కరు బాటిళ్లను పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ కాలనీలో మద్యం లభ్యమైనట్లు ఎయస్సై పి.వెంకటేశ్వర్లు పిర్యాదు మేరకు పక్కాగా అందిన సమాచారం పురస్కరించుకొని ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అమ్మకందారునిపై కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు ముమ్మరంగా నిర్వహిస్తున్న తనిఖీలు , సోదాలు, రైడింగ్ నిరంతరం కొనసాగుతుందని ఎవరైనా ముందస్తుగా సమాచారం ఇస్తే అలాంటివారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సిఐ స్పష్టం చేశారు.

## రేపటి నుండి జరిగే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో శాంతి నగర్ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం నందు పల్లా జాన్ రాములు 85వ జయంతిని పురస్క రించు కొని ఈనెల 12 నుండి 16వ తేదీ వరకు 5 రోజుల పాటు పెద్దలకు, పిల్లలకు ఉచిత వైద్య శిబిరం, వీటికి సంబంధించిన మందులు ఉచితంగా వైద్య శిబిరంలోపంపిణీ చేయబడుతుందని, కావున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పల్లా జాన్ రాములు చిన్న కుమారుడు పల్లా కిరణ్‌కుమార్ కోరారు. ఈ వైద్య శిబిరం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు 5 రోజుల పాటు ప్రతిరోజు 2 గంటలు నిర్వహించబడును అని పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు

### కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త** : ఎన్నికల షెడ్యూలు ప్రకటన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన 24 గంటలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అనుసరించి జిల్లాలో 3194 వాల్ పెయింటింగ్స్, 5435 పోస్టర్స్, 5280 బ్యానర్స్, ఇతర చోట్ల 370, అలాగే ప్రైవేటు స్థలాలలో సంబంధించి 1062 వాల్ పెయింటింగ్స్, 341 పోస్టర్స్, 150 బ్యానర్స్, ఇతర చోట్ల 5 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే గత మూడు రోజుల నుండి ఇప్పటివరకు రూ.3లక్షలు 47వేల 312 విలువ గల మద్యం పట్టివేత జరిగిందని, 77 మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారుల నియామకం

### - ప్రకటించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికల నిర్వహణకు పటిష్ట పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. విధులు కేటాయించిన నోడల్ అధికారులు విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్షేత్రస్థాయి నుంచి పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.

| నోడల్ అధికారి | నోడల్ అధికారి | కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ |
|---|---|---|
| మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ | ఎం.వెంకటేశ్వరచారీ, డీఈవో<br>కే.మహేశ్వరరావు, డీవైఎస్ఈ | కే. సంజీవరావు, మైనార్టీ అధికారి |
| ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ | యూ. శ్రీనివాసరావు, సీపీవో | కే. కిరణ్‌కుమార్, ఏపీవో, డీఈవో ఆఫీస్<br>పి.సాయికృష్ణ, ఏఎస్‌సీవో, డీఈవో ఆఫీస్ |
| మెటీరియల్ మేనేజ్‌మెంట | మేఘావత్ బాలు, జిల్లా భూగర్భజలాలు | అభిమన్యుడు, జిల్లా వ్యవసాయ అధికారి |
| ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్ | జయపాల్ రెడ్డి, ఎంవీఐ | పి.వేణు, ఆర్‌టీవో, భద్రాద్రి కొత్తగూడెం<br>డీఎం, టీఎస్‌ఆర్‌టీసీ, కొత్తగూడెం |
| కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ అండ్ ఐటీ | సీహెచ్. సంపత్, డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ | సుశీల్ కుమార్, డీఐవో, ఎన్‌ఐసీ |
| స్వీప్ నోడల్ ఆఫీసం | ఎస్.త్రినాథ్‌బాబు, సివిల్ సప్లై డీఎం | జి.మధుసూధన్‌రాజు, డీఆర్‌వీఓ |
| లా అండ్ ఆర్డర్ | ఎన్. మల్లయ్యస్వామి, డీఎస్పీ డీసీఆర్‌బీ | |
| ఈవీఎం మేనేజ్‌మెంట్ | పి. రాంబాబు, అధనపు కలెక్టర్ | |
| ఎంసీసీ నోడల్ ఆఫీసర్ | నాగలక్ష్మీ, డిప్యూటీ సీఈవో, జెడ్పీపీ | ఎం.విద్యాలత, సీఈవో, జెడ్పీపీ<br>జి.పవన్, డీఎల్‌పీవో, కొత్తగూడెం |
| ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్ | ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి | జి. వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి |
| బ్యాలెట్ పేపర్, పోస్టల్‌బ్యాలెట | ఎండీ ఆలీమ్, జిల్లా మార్కెటింగ్ అధికారి | కుసుమ కుమారి, ఏడీ (ఎస్ఎల్ఆర్‌పీ)<br>అనంతరామ కృష్ణ, తహసీల్దార్ |
| మీడియా, కంప్లైంట్స్ | ఎస్. శ్రీనివాసరావు, డీపీఆర్‌వో | |
| కమ్యూనికేషన్ ప్లాన్ | బి. రవీందర్, జిల్లా పొల్యూషన్ అధికారి | బి.పురందర్, జిల్లా వెటర్నరీ అధికారి<br>జే. మరియన్న, జిల్లా హార్టికల్చర్ అధికారి |
| ఎలక్ట్రోరల్ రూల్స్ | కుంట రాజీవ్‌కుమార్, డీఎల్‌పీవో | లక్ష్మీరమాకాంత్, డీపీవో, కొత్తగూడెం |
| కంప్లైంట్స్, ఓటర్‌హెల్ప్‌లైన్ | పరంధామరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి | |
| అబ్జర్వర్స్ నోడల్ అధికారి | కిష్టాగౌడ్, జిల్లా అటవీ అధికారి, కొత్తగూడెం | |

# శీతల విష పానీయం

(మొదటి పేజీ తరువాయి..)

మనను రెచ్చగొడుతుంటాయి. ఒక్కోసారి పడుకుని ఆలోచిస్తే బానిసైపోయామా అనిపిస్తుంది. ఈ స్థితిలో మనం వాటి తయారీ తేదీలను లేదా ఎక్స్‌పయిరీ పరిమితిని చూసే అలవాటే లేకుండా పోయింది. ఈ బలహీనతనే ఆసరాగా చేసుకుని పట్టణంలోని ఒక హీన వ్యాపారి దిగజారి., సొమ్ములకోసం కాలం చెల్లిన శీతలపానీయాలను విక్రయిస్తూ సమాజానికి దొరికి పోయాడు. ఇలా ఎన్నేళ్ళుగా జనాల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్నాడో చెప్పడం కష్టంకానీ.,పాపం పండేరోజొచ్చింది చిక్కాడు.

### శీతల పానీయలపై నియంత్రణ ఉండాల్సిందే : సుప్రీం

కూల్‌డ్రింక్స్ విక్రయాల విషయంలో 2013 అక్టోబర్‌లోనే భారత సుప్రీంకోర్టు అనేక జాగ్రత్తలు చెప్పింది. జస్టిస్ రాధాకృష్ణ, జస్టిస్ ఎకె.శికారిల ద్విసభ్య ధర్మాసనం ఈ విషయంలో చాలా సీరియస్‌గా స్పందించింది. దేశంలో వీటి వినియోగం విపరీతంగా పెరిగిపోవడం, మరీ ముఖ్యంగా చిన్న పిల్లలు దీనికి అలవాటు పడటం.,వంటి బలహీనతలతో ఈ పానీయాల నాణ్యత విషయంలో దృష్టి సారించాలని ఆదేశించడం జరిగింది. కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింక్స్ వల్లపౌరుల ప్రాథమిక హక్కయినా ఆరోగ్య-జీవించే హక్కులకు భంగం కలగరాదని చెప్పింది. రాజ్యాంగంలోని ఆర్టికల్-21 కింద ప్రభుత్వాంగాలు నిరంతర తనిఖీలు చేయాలని సూచించింది. ఈమేరకు "సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా" వారికి జాగ్రత్తలు చెప్పింది. గజియాబాద్‌లోని ఫుడ్‌సేఫ్టీసెక్యూరిటీ రెగ్యులరైజేషన్ -2011, కార్బొనేటెడ్ బేవరేజస్ వారిని., ఈ పానీయాల్లో కలిపే పదార్థాల వివరాలు (ఇంగ్రిడెంట్స్) కోర్టుకి తెలియపరచాలని ఆదేశించడంతో వారు నివేదిక ఇచ్చారుకూడా. కృత్రిమ తీయదనపు పదార్థాలు, ఫాస్ఫారిక్-మాలిక్-సిట్రిక్-యాసీడ్లు, కార్బన్‌డయాక్స యిడ్, కలరింగ్స్, బెంజాయిక్‌యాసీడ్, కెఫిన్ అనే ఇంగ్రిడెంట్స్‌ని ఈ సేఫ్టీ డ్రింక్స్‌లో కలుపుతారని వివరించారు. వీటి బాటిలింగ్ తేదీల విషయంలో కేవలం 3-నుంచి 6 మాసాల ఎక్స్‌పయిరీ తేదీలుగా ధృవీకరించారు. ఒకవేళ ఈ తేదీలు దాటికనుక గుడ్డిగా వినియోగిస్తే కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయని.,ఎసిడిటీ ద్వారా మొదలై అది అల్సర్స్‌కి దారితీస్తుందని ఈ కేసులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నేవేదిక కూడా అందించింది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, సుప్రీంకోర్టు తుది తీర్పు ఇచ్చింది. దేశమంతా ఒకేవిధానపు నిరంతర తనిఖీలు ఉండాలని, ఆయా ప్రాంతాల్లోని ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్లు ఎప్పటికప్పుడు శీతలపానీయాల విక్రయాలపై కన్నేసి ఉంచాలని న్యాయమూర్తులు ఆదేశించారు. ఇది జరిగి పదేళ్ళు కావస్తున్నది. ఇంతవరకూ ప్రభుత్వ ఫుడ్‌సెక్యూరిటీ విభాగాలు ఒక్కటంటే ఒక్క తనిఖీ చేసిన దాఖలాలు లేవు. దీంతో అశ్వారావుపేటలోని ఒక ప్రముఖ కూల్‌డ్రింక్ ఏజన్సీ నిర్వాహకుడు కాలం చెల్లిన సాఫ్ట్ డ్రింక్స్‌ని, గుంపులో కలిపి ఇంచక్కా అమ్మేస్తున్నాడు. ఒక ట్రేల్లో 20 బాటిళ్ళుంటే అందులో వీటిని కొన్ని మిక్స్‌చేసి తోసేస్తున్నాడు. ఒక మహిళా వ్యాపారికి దొరికిపోయాడు. తనకేం సంబంధం లేదని బొంకుతున్నాడు. ఆఫీసర్లు దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ప్రతీ ఏజన్సీని అలానే ప్రతీ దుకాణాన్ని నిరంతరం తనిఖీ చేయాలి. ప్రజల ప్రాణాలను కాపాడాలి.

## అదుపు తప్పి చెట్టును ఢీకొన్న లారీ

- క్లీనర్‌కు తీవ్రగాయాలు..

- మానవత్వం చాటుకున్న తల్లాడ ఎస్సై సురేష్..




తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో ఓ లారీ అదుపు తప్పి చెట్టును ఢీకొన్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఖమ్మం వైపు నుండి రాజమండ్రి వైపుకు దానిమ్మ కాయల లోడుతో వెళుతున్న లారీ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టడంతో లారీలో ఉన్న క్లీనర్‌కు కాళ్ళు విరిగి తీవ్ర రక్తస్రావం అయింది. విషయం తెలుసుకున్న తల్లాడ ఎస్సై పి. సురేష్ తన సిబ్బందితో హుటాహుటీన అక్కడకు చేరుకుని లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న క్లీనర్‌ను చాకచక్యంగా వ్యవహరించి బయటకు తీశారు. క్లీనర్‌ను మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిండు ప్రాణాన్ని కాపాడిన ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బందికి స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

గ్రామాలలో గుంపులు గుంపులుగా తిరగొద్దు.

కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ మంగళవారం హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో గుంపులు గుంపులుగా ఉండవద్దని, రూ.50వేలు కంటే ఎక్కువ డబ్బులు ఎవ్వరు కూడా తీసుకుని వెళ్ళకూడదని అన్నారు. ఏదైనా అత్యవసరమైతే సంబంధిత ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## "ఆరోగ్యమహిళ" సేవలు భేష్ - డా॥ స్పందన



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే "ఆరోగ్య మహిళ" సేవలు భేష్‌గా ఉన్నాయని జిల్లా మలేరియా అధికారి స ్పందన అన్నారు. మంగళవారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమెఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసి వైద్యాధికారులు ప్రియాంక, తన్మయిలను అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా కాలానుగుణంగా వ్యాధులు సంక్రమిస్తాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల తీవ్రతను అరికట్టవచ్చన్నారు. జ్వరంతో బాధపడే వారు రక్త పరీక్షలు చేయించుని వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలని సూచించారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి నూతన పట్టువస్త్రములతో పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కొత్తగూడెం గ్రామానికి చెందిన సరికొండ చంద్రశేఖర్‌రాజు, ప్రశాంతి దంపతులు వారి కుటుంబసభ్యులు నూతన పట్టువస్త్రములు, పూలమా లలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తు లు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ

## నాటు సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత కారాయిగూడెం తండాలో నాటు సారా అమ్ముతున్న బానోతు రాములును వియం. బంజర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం సాయంత్రం రాములు తన ఇంటి ముందు సీసీ రోడ్డు మీద రెండు ప్లాస్టిక్ బాటిళ్ళలో నాలుగు లీటర్ల నాటు సారాను అమ్ముతుండగా ఎస్సై పట్టుకుని పంచనామా నిర్వహించి, రాములును పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



పెనుబల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ సబ్ స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... వీయం. బంజర్ బుడగ జంగాల కాలనీకు చెందిన తూరపాటి మదార్ బైక్‌పై సత్తుపల్లి వైపు వెళ్తుండగా అదే మార్గంలో వెళుతున్న గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టటంతో మదార్ తీవ్ర గాయాలు కాగా, హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీ కొట్టిన వ్యక్తి పరారైనట్లు తెలిసింది.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ముదిగొండ,అక్టోబర్ 10, ప్రభాతవార్త :

మండలంలోని సువర్ణపురం గ్రామ రెవిన్యూ పరిధిలో వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు. వెంటనే ముదిగొండ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని ఖమ్మం గ్రామీణ సీఐ, ముదిగొండ ఎస్సై గజ్జల నరేష్, అన్నం ఫౌండేషన్ వారి సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు వయస్సు సుమారు (40) సంవత్సరాలు ఉంటాయని, అతని ఎడమ చేయ్యి పైన వి దుర్గా అని పచ్చబొట్టు ఉందని పేర్కొన్నారు. మృతదేహం యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిసి ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వమని ముదిగొండ ఎస్సై తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న తునికి దిమ్మలు పట్టివేత

-పట్టుకున్న తునికి దిమ్మల విలువ సుమారు రూ.3.5లక్షలుగా అంచనా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామం వద్ద అక్రమంగా బెంచ్ లారీల్లో తరలిస్తున్న 205 తునికి దిమ్మలను అటవీ శాఖ అధికారులు మంగళవారం తెల్లవారుజామున దాడి చేసి పట్టుకున్నారు. లారీల్లో అక్రమంగా కర్రలు తరలిస్తున్నారనే సమాచారంతో దుమ్ముగూడెం డీఆర్‌వో శోభన్‌నాయక్ తన సిబ్బందితో కలిసి కర్రలు తరలిస్తున్న లారీను దాడి చేసి పట్టుకున్నారు. పట్టుకున్న లారీను, కర్రలను భద్రాచలం అటవీ శాఖ డివిజన్ కార్యాలయానికి తరలించారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.3,13,435లుగా అధికారులు అంచనా వేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## ముమ్మరంగా పోలీసులు వాహన తనిఖీలు రూ.1.89లక్షలు సీజ్

ఆధారాలు చూపించడంతో తిరిగి అట్టి డబ్బును అందజేసిన ఎస్సై ప్రవీణ్‌కుమార్

కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో సోమవారం సాయంత్రం ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రాపురం గ్రామానికి చెందిన అజ్మీర ప్రసాద్ రూ.1.89లక్షలు నగదు కలిగి ఉండటంతో సీజ్ చేశారు.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.ప్రసాద్ తన వద్ద ఉన్న రూ.లక్ష 89వేలకు సంబంధించిన ఆధారాలను, రసీదులను చూపించటంతో వాటిని పరిశీలించిన అనంతరం ఎస్సై ప్రవీణ్‌కుమార్ సీజ్ చేసిన డబ్బులను తిరిగి అతనికి అందజేశారు.

## పేకాట ఆడిన ముగ్గురు వ్యక్తులపై కేసు

కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన జర్పుల బద్దు, దారావత్ సుక్యు, దారావత్ కుమార్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు.గ్రామ శివారులో చింతచెట్టు కింద పేకాట ఆడుతుండగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి 52 పేకలను,రూ.1,100ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ముగ్గురు కరెంట్ మోటార్ దొంగలు పట్టివేత

నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

కరెంట్ మోటార్‌లను చోరీకి పాల్పడుతున్న ముగ్గురు దొంగలను ఆరెగూడెం గ్రామస్తులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకున్నారు. గత ఏడాదిగా మండలంలోని రాజేశ్వరపురం, మూటాపురం, కూసుమంచి మండలంలోని మల్లేపల్లి సాగర్ కాలువ కట్టపై గల కరెంట్ మోటార్‌లను గుర్తుతెలియని దొంగలు రాత్రి వేళల్లో చోరీ చేసి ఎత్తుకుపోతున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో సోమవారం రాత్రి ఆరెగూడెం గ్రామం నందు విద్యుత్ మోటార్‌లను చోరీకి ప్రయత్నించిన ముగ్గురు దొంగలను ఆరెగూడెం గ్రామస్తులు ఆకస్మికంగా దాడి చేసి పట్టుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బంధించారు. అనంతరం సదరు దొంగలను గ్రామస్తులు నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు.

## మొర్రేడు బ్రిడ్జిపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలంలోని సంజయ్‌నగర్ పంచాయతీకి చెందిన శైలేషం స్వప్న (52) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుత ంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మొర్రేడువాగు బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని బయటికి తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఫోటో రైటప్01: పుట్టిన పసికందును రోడ్డు ప్రక్కన వదిలివెళ్లిన గుర్తుతెలియని మహిళ

## పసికందును రోడ్డు ప్రక్కన వదివెళ్లిన గుర్తుతెలియని మహిళ

వైరా,అక్టోబర్10,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ దిద్దుపూడి గ్రామ



సమీపంలోని ప్రధాన రహదారి ప్రక్కన అప్పుడే పుట్టిన శిశువును కవర్‌లో చుట్టి గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. శిశువు గుక్క పట్టి ఏడుస్తుండగా రహదారిలో బైక్‌పై వెళుతున్న వ్యక్తులు చూసి శిశువుని అక్కున చేర్చుకున్నారు. అనంతరం శిశువును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు శిశువుకు ప్రాథమికంగా వైద్య చికిత్సలు అందించారు. అనంతరం అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఐసిడీఎస్ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి శిశువును రోడ్డు ప్రక్కన వదిలివెళ్లడం బాధాకరం అని తెలిపారు. ఇలాంటి వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.




# పథకాల పేరు చెప్పి మోసం చేసిన బీఆర్ఎస్ సర్కారు

**-బీఆర్ఎస్‌ను ప్రజలు ఓటు హక్కు ద్వారా భూస్థాపితం చేస్తారు**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :

పదేళ్ల పాలనలో పథకాలు పేరు చెప్పి ప్రజలను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే చెందుతుందని, పథకం ఇప్పుడు వస్తుంది .. అప్పుడు వస్తుందని మాయమాటలు చెబుతూ ఎన్నికల కోడ్ వచ్చే వరకు ప్రజలను మోసం చేశారని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ధ్వజమెత్తారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ..ఈ పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వపు హామీలు, మోసపూరిత పథకాల పేరుతో తెలంగాణలోని పేద ప్రజలను పచ్చిగా మోసం చేశారని, తెలంగాణలోని ప్రతి పేద దళితుడికి దళిత బంధు ఇచ్చినంకే ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్న కేసిఆర్, దళిత బంధు పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో అమలు చేయకుండానే ఎన్నికలకు సిద్ధం అయ్యారని, పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని అవి ఇచ్చుడు చేతగాక గత అసెంబ్లీ సెక్షన్‌లో కెటిఆర్ గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తామని చెప్పారని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ మాయమాటలు నమ్మి గృహలక్ష్మి కోసం ఉన్న గుడిసెలు, పెంకుటిలను తొలగించి పథకం కోసం పడిగాపులు కాస్తూ ఈరోజు ఎన్నికల కోడ్ రావడం వల్ల రోడ్డును పడే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఇలా అనేక పథకాల పేరుతో దళిత, గిరిజన, మైనారిటీ, బహుజనలను టిఆర్ఎస్ ప్రభుత్వ మాయ మాటలు, మోసపూరిత హామిలతో మోసం చేసిందని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని




దుయ్యబట్టారు. నవంబర్ 30వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారి ఓటు హక్కు ద్వారా ఈ బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కోఆర్డినేటర్ మరియు టిపిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, భత్తుల తిరుపతయ్య, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడాది ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాసముల రాము, పూజారి శీను మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, కుమారి, ఎస్కే వసీమా, మద్దేటి జయ, పుట్ట జానకిరాని తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న గుండాలలో గిరిజన గురుకుల జోనల్ క్రీడలు

**-ఉభయ ఖమ్మం, నల్గొండ జిల్లాల నుండి 700మంది క్రీడాకారులు హాజరు**

**-ఏర్పాట్లు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు**

**-జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవోలకు ఆహ్వాన పత్రిక అందజేత**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన గురుకుల 7వ జోనల్ లెవెల్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్ -2023 -24కు గుండాల గిరిజన గురుకుల విద్యా సంస్థ ప్రాంగణం సిద్ధమవుతుంది. బాలురకు నిర్వహించే ఈ క్రీడా పోటీలు అక్టోబర్ 13న ప్రారంభం కానున్నాయి. 15 వరకు నిర్వహిస్తారు. ఉభయ ఖమ్మం, నల్గొండ జిల్లాల నుండి సుమారు 700ల మంది బాలురు ఈ క్రీడా పోటీలలో పాల్గొననున్నారు. ఇందుకోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. క్రీడలు నిర్వహించే మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యం కల్పించనున్నారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఆదేశాలతో గుడాలలో నిర్వహించనున్న గిరిజన గురుకుల జోనల్ క్రీడలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి డేవిడ్‌రాజ్ వెల్లడించారు. ఖమ్మం, నల్గొండ ఉభయ జిల్లాల నుండి గిరిజన గురుకులాలకు చెందిన 18 పాఠశాలలు/ కళాశాలలు నుండి బాలురు పలు అంశాల్లో పోటీల్లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా భద్రాచలం ఏపీవో జనరల్, గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతీక్‌జైన్‌లకు జోనల్ క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని, అందుకు తమ సహకారం అందజేస్తామని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ గుగులోత్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విప్పా సత్యనారాయణ, అర్థశాస్త్ర అధ్యాపకులు ఏ.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అశా వర్కర్ల సమ్మె తాత్కాలిక వాయిదా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహడ్ మండల పరిధిలో గల ఆశా వర్కర్లు గత 15రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తునట్లు ఆ యూనియన్ నాయకు రాళ్ళు ప్రకటించారు. మంగళవారం నుండి సమ్మె వాయిదా వేసుకొని విధులకు హాజరైవుతున్నట్లు మండల మెడికల్ ఆఫీసర్‌కు రిజాయినింగ్ రిపోర్టు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య మాట్లాడుతూ..9వ తారీఖున జరిగిన ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం అయిందని, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్‌తో జరిగిన చర్చలలో ఆశా వర్కర్ల డిమాండ్స్ పరిష్కారానికి కమిటీ వేస్తామని, సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, పెండింగ్ ఎరియర్స్, కరోనారిస్క్ అలవెన్స్, సమ్మెకాలం వేతనాలు చెల్లిస్తామని, డైరెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం సమ్మె తాత్కలికంగా వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ల తారాదేవి, తిరుపతమ్మ, కళ్యాణి, సీత, నాగమణి, రత్నకుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు కాలేదు.. టెండర్లకు పిలవలేదు ..కానీ శంకుస్థాపనలు చేశారు

**-ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే కాగితాలపై అభివృద్ధి పనులను చూపిస్తున్నారు**

**-అధికార పార్టీ ఎన్నికల జిమ్మికులను ప్రజలు గమనిస్తున్నారు**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు**

భద్రాచలం, ప్రభాతవార్త :



నిధులు మంజూరు చేయకుండా, టెండర్ల ప్రక్రియ పూర్తి చేయకుండా హడావుడిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్‌కుమార్ భద్రాచలం పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం సిగ్గుమాలిన చర్య అని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే కాగితాలపై అభివృద్ధి పనులను చూపించి భద్రాచలం పట్టణ ప్రజలను మరోసారి మోసం చేయడానికే అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం పూనుకుందని, అధికార పార్టీ ఎన్నికల జిమ్మికులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చిత్తశుద్ధితో కూడిన భద్రాచలం అభివృద్ధికి ప్రజలు సీపీయంని గెలిపించుకోవాలని కోరారు. పార్టీ పట్టణ కమిటీ సమావేశం ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు చైతన్యంతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గతంలో సీపీయం ప్రజాప్రతినిధులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న భద్రాచలం నియోజకవర్గానికి నిధులు రాబట్టడంలో కృషి చేశారని గుర్తు చేశారు. పోరాటాల చరిత్ర కలిగిన సీపీయంను గెలిపించుకోవాలని కోరారు. ఇప్పటి వరకు అభివృద్ధి గురించి ఆలోచించని తెరాస హడావుడి వాగ్దానాలతో ఏమి సాధిస్తుందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. భద్రాచలం కరకట్ట విషయంలో బలోపేతం విషయంలో తెరాస మోసం ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. దళితబంధు, గృహలక్ష్మి, వంటి సంక్షేమ పథకాలు విషయంలో చేస్తున్న మోసం కూడా మనకు అర్థమవుతుందని అన్నారు. తెరాసకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మర్లపాటి రేణుక, సున్నం గంగా, భూక్యా రమేష్, బీ.వెంకట్‌రెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వీ.రామారావు, ఎన్.లీలావతి, సంతోష్, డీ.లక్ష్మి, యు.జ్యోతి, సత్య, చేగొండి శ్రీనివాస్, నాగరాజు, ఎస్.డీ.ఫిరోజ్, కే.శ్రీనివాస్, భూపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మా పోడు భూములకు పట్టాలివ్వండి

**-న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రదర్శన, ఐటిడీఏ ముందు ధర్నా**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీ లింగాల కాలనీకు చెందిన ప్రజలు 1980 నుండి సాగు చేసుకుంటున్న భూములను ఫారెస్టు వారు ప్రజలను బయటకు వెళ్లగొట్టి, కొంతమంది స్వార్థపరులకు అధికారులకు పట్టాలు చేపించుకోవడానికి వ్యతిరేకిస్తూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలంలో చర్ల మార్కెట్ రోడ్డు నుండి ఐటిడిఏ ఆఫీసు వరకు ప్రదర్శన నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ధర్నా నిర్వహించి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పెందూర్ భీమాకు ఎఫ్‌డీవో ఆఫీసు నందు, సూపరింటెండెంట్ రామకృష్ణలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, చర్ల, దుమ్ముగూడెం సభ్యులకు కార్యదర్శి ముసలి సతీష్‌లు మాట్లాడుతూ .. 1980 నుండి పోడుకొట్టుకుని సాగు చేసుకుంటున్న భూములను ఫారెస్టు వారు ప్రజల నిర్బంధించి నిర్ధాక్షణంగా బయటకు వెళ్లగొట్టి కేసులు బనాయించి వారిని భూమి నుండి ఎలాగొట్టారని దుర్మార్గమని అన్నారు. ఆదివాసీ ప్రజలవి ఆ భూములను కాదని చెప్పి స్వార్థపరులకు పట్టాలు చేపించడంలో ఏమిటని పాలకవర్గాలు, పాలకులు చెప్పాలని ప్రశ్నించారు. తక్షణమే అట్టి భూముల పట్టాలను రద్దు చేసి లింగాల గ్రామంలో ప్రజలందరి సమక్షంలో గ్రామ సభ నిర్వహించి అందరికి సమానంగా పట్టాలు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి, చిరిగిడి నరేష్, నల్లమస నాగయ్య, బర్ల రామకృష్ణ, ఇరుప సమ్మక్క, బుర్ర సమ్మక్క, సబ్కా నాగలక్ష్మి, కల్లూరి నరసింహారాజు, రాజమ్మ, భద్రమ్మ, సావిత్రి, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# సాగర్‌నీటిని చివరి భూములకు అందించాలి:పారుపల్లి

*బోనకల్, అక్టోబర్ 09 ప్రభాతవార్త*

సాగర్‌నీటిని చివరి భూములకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల సమితి, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సాగర్ ఆయకట్టు కింద రైతులు ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయంలో కురిసిన వర్షాలకు మండలంలో వరి, పత్తి, మిరప, చిరుధాన్యాలు పంటలను వేల ఎకరాల్లో సాగు చేశారన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏ ర్పడడంతో పంటలు ఎండిపోతున్నాయాన్నరు. వేల రూపాయలు పెట్టుబడి ప ఎట్టి వర్షాలు రాక పంటలు



ఎండిపోవడంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. సాగర్ చివరి భూములకు నీరు అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సీనియర్‌నాయకులు జక్కా నాగభూషణం, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల నాయకులు గుడిదే కృష్ణ, రైతులు వంగాల సురేష్, తోటపల్లి ఆనందరావు, మాతంగి జనార్ధన్‌రావు, పాల్గొన్నారు.




## మండంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### బిఆర్ఎస్‌లో చేరిన 120 కుటుంబాలు



*బోనకల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త*

బోనకల్ మండలాన్ని దళితబంధు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన సందర్భంగా దళిత బాంధవుడు సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం రాత్రి చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, జడ్పి చైర్మన్ లింగాల కమలరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళితబంధు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని, దళిత వాడలను ధనిక వాడులగా మారుస్తున్న వ్యక్తి కేసిఆర్అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో దళితులను కనీసం పట్టించుకోలేదన్నారు. నేడు అదే కొందరు కాంగ్రెస్ నాయకులు దళిత బంధుపై దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల నుంచి బిఆర్ఎస్‌లోకి చేరుతున్న 120 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, ఎంపిటిసి హైమవతి, మండల కన్వీనర్ వేమురి ప్రసాద్, వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్దే బిఆర్ఎస్ గెలుపునకు నాంది

### -పార్టీలో చేరికల కార్యక్రమంలో 'లింగాల'



*మధిర,అక్టోబర్10ప్రభాతవార్త*

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే రానున్న ఎన్నికల్లో మరోమారు సిఎంగా కెసిఆర్‌గెలుపుకు నాందిగా మారనున్నాయని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. మంగళవారం అంబారుపేట గ్రామంలో కౌన్సిలర్ కర్నాటిభారతి ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీకండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లింగాల మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద,బడుగు,బలహీనవర్గాలకు సంక్షేమపథ కాలను అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ మాత్రమే నన్నారు. దళితవర్గాల సంక్షేమానికి దళితబంధు, బిసివర్గాలకు, మైనార్టీల కు ప్రత్యేకంగా బంధు పథకాలను అమలుచేస్తూ ఆర్థికతోడ్పా టునం దిస్తున్నామన్నారుగృహలక్ష్మిపథకంతో పేదవర్గాలకు స్వంతిం టికలను సాకారం చేసిన ఘనతకెసిఆర్‌దేనన్నారు. ప్రజలు రాష్ట్రం లో ఎప్పటిలాగే ప్రజల ప్రభుత్వం కొనసాగాలంటే బిఆర్ఎస్‌పార్టీకి అండగా ఉండి గులాబీపార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రావూరిశ్రీనివాసరావు,అరిగెశ్రీను, కనుమూరి వెంకటేశ్వర రావు, శీలం వెంకటరెడ్డి,చిత్తారు నాగేశ్వరరావు,బొగ్గుల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు కట్టుదిట్టం



*మధిర,అక్టోబర్10ప్రభాతవార్త*

ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో తక్షణమే అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్ నేపధ్యంలో నియోజకవర్గం పరిధిలో నిఘాను, తనిఖీలను కట్టుదిట్టం చేసామని ఖమ్మంఆర్డీవో,సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి గణేష్, ఖమ్మం క్రైంపిఎస్ ఎసిపి టి.రవి ఎర్రుపాలెం,మధిర మండలాల పరిధిలో చెక్‌పోస్ట్‌లను తనిఖీ చేసారు. ఎర్రుపాలెం మండలంలోని రాజుపాలెం, ఎర్రుపాలెంలో,మధిర మండలంలో ఆత్కూర్,రాయపట్నం గ్రామాల వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్‌లను పరిశీలించి పోలీస్ యంత్రాంగం,రెవెన్యూ సిబ్బందితో చేపడుతున్న వాహనాల తనిఖీలను స్వయంగా పర్యవేక్షించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి నిషేదిత పదార్ధాలు, మద్యం,నగదును తరలించరాదన్నారు. రూ.50వేలకు అదనంగా నగదును తరలించే క్రమంలో అందుకు అవసరమైన ధృవీకరణపత్రాలను వెంటతీసుకురావాలని ఆర్డీవో సూచించారు. కాగా మధిర మండల పరిధిలోని ఆత్కూర్, రాయపట్నం, దేశినేనిపాలెం,మడుపల్లి తదితర ప్రాంతాలలో పట్టణ ఎస్ఐ రాజేష్,ఎఎస్ఐ లబ్బు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*బోనకల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు 14వరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఆనందరావు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కనీసం వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సురెన్సు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకుల ఉజక్కా నాగభూషణం, పారుపల్లి నర్సింహారావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుడిదెకృష్ణ, తోటపల్లి ఆనందరావు, వంగాల సురేష్, మాతంగి సురేష్ పాల్గొన్నారు.

## ఆరోగ్యంతో కూడిన విద్య భవిష్యత్‌కు దోహదం

### -మధిర ప్రిన్సిపల్ జడ్జి కార్తీక్‌రెడ్డి



*మధిర,అక్టోబర్10ప్రభాతవార్త*

విద్యార్ధులకు ఆరోగ్యంతో పాటు సామాజికదృక్పదంతో కూడిన విద్య వారి భవిష్యత్‌కు దోహదపడుతుందని మధిర ప్రిన్సిపల్‌జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంప మానసికరోగుల ఆర్యోగదినం ను పురష్కరించుకుని మధిరలోని మానసిక విద్యార్ధుల శిక్షణ కేంద్రంలోని విద్యార్ధులతో మాట్లాడారు. ట్రైనర్ సత్యనారాయణతో విద్యార్ధులకు సంబందించిన వివరాలను తెలుసుకున్న ఆయన వారిలో మెరుగైన పరివర్తనను తీసుకువచ్చేలా బాద్యతాయుతంగా కృషిచేయాలని కోరారు. కోర్టు సిబ్బంది సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్‌నాయకుడ ప్రసంగి మృతి



*మధిర,అక్టోబర్10ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని ఎస్సీకాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు గద్దల ప్రసంగి(62) సోమవారం రాత్రి అనారోగ్యంతో చికిత్సపొందుతూ మృతిచెందారు. ఈయన సుదీర్ఘకాలం మధిర ప్రాంతంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసారు. ఈయన మృతిపట్ల జిల్లా కాంగ్రెస్‌నాయకుడు డా.కోటరాంబాబు, ముఖ్యనాయకులు, జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్,మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోకలత,జయాకర్‌లతో పాటు సీనియర్ నాయకుడు మొండితోకసుధాకర్ పలువురు ఆయన పార్దీవదేహానికి నివాలులర్పించి,కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## చెక్‌ఫోస్ట్‌లో ముమ్మర తనిఖీ



*ఎర్రుపాలెం,అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఎర్రుపాలెం, రాజుపాలెం, గోసవీడు చెక్‌ఫోస్ట్‌లలో ఖమ్మం ఆర్డీవో గణేష్, ఎసీపీ సీసీఎస్ రవిలు పాల్గొని వాహనాలను మంగళవారం తనిఖీ చేశారు. ఆర్డీవో గణేష్ మాట్లాడుతూ.... ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎటువంటి బిల్లులు లేకుండా నగదు తరలిస్తుంటే బార్డర్ చెక్‌ఫోస్ట్‌లలో పనిచేసే పోలీసులు నిబద్దతగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వసంతకుమార్, ఎర్రుపాలెం తహాశీల్దార్ ఉషాశారద, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

## అనర్హులను దళితబంధుకు ఎంపిక

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దళిత బంధు పథకంలో అనర్హులను అధికార పార్టీ నాయకులు దళిత బంధు పథకానికి ఎంపిక చేశారని దళితహిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆరోపించారు. బీసీసీలుగా చెలామణి అవుతున్న క్రిష్టియన్‌లనే దళిత బంధుకు ఎంపిక చేయడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజమైన దళితులకు అన్యాయం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకు దళితులు గట్టి బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.




## ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లను నిర్లక్ష్యం చేస్తున్న యాజమాన్యం

**- హోదాకు తగ్గ ఉద్యోగం కలినపంచే వరకు పోరాటం ఆపం**

**- జీఎం కార్యాలయం ఎదుట ధర్నా**

*కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*



బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో కీలక భూమిక పోషిస్తున్న మైనింగ్, టెక్నికల్ సిబ్బంది పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, పేరుకే ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లుగా పేర్కొంటున్నారే తప్ప తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ సింగరేణి మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్ సబ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. సంస్థకు ఎనలేని సేవలందించి పురోభివృద్ధికి తోడ్పాటును అందించి అనారోగ్య కారణాలతోమెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్ సిబ్బందికి సరైన గౌరవం దక్కడం లేదన్నారు. హోదా తగ్గకుండా సర్ఫేస్ ఉద్యోగం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని, సర్ఫేస్ సూటబుల్ జాబ్‌ఇవ్వాలని ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న హయాంలో యాజమాన్యంతో అగ్రిమెంట్ కుదర్చుకున్నారని, ఈ అగ్రిమెంట్‌ను అమలు చేయకుండా అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్‌ను బదిలీ కార్మికుల కంటే హీనంగా విదులు అప్పగిస్తూ ఊడిగం చేయించుకుంటున్నారని ఆరోపించారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో అధికారులను కాపాడు కూంటూ మైనింగ్, టెక్నికల్ సిబ్బందిపై క్రమశిక్షణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, మల్లికార్జున్‌రావు, కిష్టోఫర్, గట్టయ్య, మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం వద్దు**

**- ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు జాగ్రత్తలు**

**- రెవెన్యు, పంచాయితీ, పోలీస్ శాఖలతో సమీక్ష**

**- జిల్లా డిడియస్‌డబ్లూవో సత్యనారాయణ**

*రఘునాథపాలెం అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం వద్దని బాధ్యతతో కూడిన చేయకూడని చేయదగిన కోడ్ ఆఫ్ కాండాక్ట్‌లో పొందుపరచిన విధంగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా డిడియస్‌డబ్లూవో కస్తాల సత్యనారాయణ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎన్నికల కోడ్ ఉద్యోగులు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యు, పంచాయితీ, పోలీస్ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదలనాటి నుంచి నామినేషన్ దాఖలు సందర్భంలో, పోలింగ్ తేదీనాడు ముగిసేవరకు గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు ఉద్యోగ బాధ్యతల్లో వివక్షత చూడకుండా నియమ నిబందనల ప్రకారం నడచుకోవాల్సివుంటుందని సూచించారు. వ్యక్తిగత బోర్డులు అధికార, ప్రతిపక్షం అని చూడకుండా తొలగించడంతో పాటు విగ్రహాలకు ముసుగులు వేసి గ్రామాల్లో గోడలపై ఉన్న వ్రాతలు పోస్టర్లు గుర్తులు కలిగిన జెండాలవంటి వాటి మీద దృష్టి పెట్టాలని సూచనలు సలహాలు అందచేశారు. డ్యూటీల విషయాల్లో కార్యదర్శులు ఎంసిసి, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి టీమ్ సభ్యులకు క్లుప్తంగా వివరించారు. ఎంపిడివో రామకృష్ణ , తాహశీల్దార్ లూథర్‌ఫ్రాన్సిస్, ఎంపివో శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రోడ్డు పక్కనే కర్ర యార్డులు

**-ప్రమాదాలకు నిలయంగా మారిన యార్డులు**

**-పట్టించుకోని అధికారులు**

*ములకలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :*

నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తి కర్ర యార్డును రోడ్డు పక్కన ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం ప్రమాదాలకు నిలయమైంది. అటుగా వచ్చిపోయే వాహనాలు రాత్రి సమయంలో రోడ్డుపైకి వచ్చిన కర్రలు కనపడక ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం, ముత్యాలంపాడు, ముత్యాలంపాడు వాగు వద్ద, రాజాపురం తదితర ప్రాంతాల్లో జామాయిల్ కర్రకు సంబంధించి యార్డులు ఏర్పాటు చేసుకుని వారి వ్యాపారాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. జగన్నాథపురం యార్డు వద్ద సమీపంలోనే దేవాలయం ఉండటంతో పాటు



నిత్యం భక్తులు రద్దీతో ఉంటున్న ఈ ప్రాంతంలో కర్రయార్డు ఉండటంతో పాటు కర్రలు జారి రోడ్డుపైకి రావడంతో ఈ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. అలాగే ముత్యాలంపాడు, ముత్యాలంపాడు వాగు, రాజాపురం ఇలా ప్రతిచోటా ప్రమాదాలకు ఇవి కారణభూతాలు మారుతున్నాయి. అసలు వ్యాపారులు ఏర్పాటు చేసిన ఈ కర్ర యార్డులకు అనుమతులు ఉన్నాయా...లేవా అనేది అనుమానమే. పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారి కావడంతో పాటు నిత్యం ప్రజలు, వాహనదారులు తిరిగే రహదారిపై ఇలా గుట్టలు గుట్టలుగా జామాయిల్ కర్రలను పేర్చి యార్డుల్లా నిర్వహిస్తూ జీరో దందాను వ్యాపారాలు నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ యార్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా మారింది. ఒకవేళ అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఈ యార్డుతో పాటు చుట్టుపక్కల ఉన్న ఇళ్లు సైతం ప్రమాదానికి గురికవాల్సిందే అని ప్రజలు మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్నా వీటిపై అధికారులు కన్నెత్తి కూడా చూడటంలేదని మరోవైపు ఈ ప్రాంతాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కర్రయార్డుల నిర్వహణకు సంబంధించి ఇటు పంచాయతీ అటు అటవీశాఖ అధికారులను అడిగినప్పటికీ ఎవరికి వారు తమకు సంబంధంలేదంటే...తమకు లేదని ఒకరిపై ఒకరు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కర్రయార్డులను రోడ్డుకు దూరంగా తరలించేలా చూడాలని, ఒకవేళ వీటికి అనుమతులు లేకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్‌వైర్లు

**-విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలి**

**-సీపీయం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పౌలూరిపేట గ్రామంలో విద్యుత్ వైర్లు కిందకు వ్రేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్నివీడి విద్యుత్ వైర్లను సరిచేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని సీపీయం పార్టీ నాయకుడు, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య డిమాండ్ చేశారు. పాత నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పౌలూరిపేట గ్రామంలో కరెంటు వైర్లు కిందకు ఉండి ఇండ్లకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్నాయని సమస్యను అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రతి ఇంటికి తిరిగి కరెంటు బిల్లులు వసూలు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు గ్రామంలో నెలకొని ఉన్న ఈ సమస్యను పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కిందకు ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు సరియం ప్రసాద్, పాయం శ్రీను, మడకం రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ధకాలంగా అభివృద్ధికి నోచుకోని రహదారి

**-ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు లేదు**

**-అచ్యుతాపురం గ్రామస్తుల మొర**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి దశాబ్ధకాలంగా రహదారి సౌకర్యం సరిగా లేక ఆ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు గాని, అధికార బీఆర్‌ఎస్ పార్టీకు కానీ ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆ గ్రామప్రజలు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. లక్ష్మీనగరం గ్రామం నుండి అచ్యుతాపురం గ్రామానికి వెళ్ళే రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో నిత్యం అచ్యుతాపురం గ్రామప్రజలు రాకపోకలు సాగించడానికి ఆ రహదారిపై వెళ్ళే క్రమంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా భద్రాచలం ఎమ్మెల్యే గాని, బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని ఓట్లు అడిగే నైతిక హక్కును వారు కోల్పోయారని తీవ్ర స్థాయిలో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పత్తి కొనుగోళ్లకు ఏర్పాటు పూర్తి

**-నవంబర్ మొదటి వారం నుండి కొనుగోలు ప్రారంభం**

**-వ్యవసాయ మార్కెట్ కమిట**

**ీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నిర్మల**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

నియోజకవర్గ వ్యాప్తంగా 5మండలాల్లో పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి.నిర్మల అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నవంబర్ మొదటి వారంలో మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గల అనుశ్రీ జిన్నింగ్ మిల్లు నందు 2023 నుంచి 2024



వానాకాలం సీజన్ పత్తి కొనుగోళ్లు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని బూర్గంపహాడ్, మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల్లోని వివిధ గ్రామాలలోని పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2023 నుంచి 2024 సంవత్సరం వానాకాలం పత్తి మార్కెటింగ్ సీజన్‌కు క్వింటాలు పత్తికి కనీస మద్దతు ధర రూ.7,020గా భారత ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. బహిరంగ మార్కెట్లో పత్తి ధర తగ్గినప్పుడు భారత ప్రభుత్వ పత్తి సంస్థ ద్వారా ప్రత్తి రైతు ఖచ్చితంగా ఆధార్ నంబర్ ఉండాలని సూచించారు. వేలి ముద్ర విధానం ద్వారా ఆధార్ నెంబర్ ప్రామాణీకరణ చేయించుకోవాలని, ప్రామాణికరణ కొరకు మీ దగ్గరలోని మీ సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఆధార్ కార్డు ప్రామాణీకరణ జరిగిన తరువాతనే సిసిఐ అధికారులు పత్తి పంటను కొనుగోలు చేస్తారని, ఆధార్ కార్డు ప్రామాణీకరణ జరుగని పక్షంలో పత్తి పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి పంట కొనుగోలు సిసిఐ సెంటర్కు రైతు ఖచ్చితంగా తన పట్టాదారు పాసు పుస్తకము, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ పాసు పుస్తకము మొదలగు ధృవీకరణ పత్రాలను అనుసంధానం కలిగిన ఫోన్ నెంబర్ ఓటిపి కొరకు తమ వెంట తీసుకొని రావాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2వేల 9వందల మెట్రిక్ టన్నుల పత్తిని రైతులు పండించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా లక్ష్మీపురంలోని అనుశ్రీ జిన్నింగ్ మిల్లును పరిశీలించడం జరిగిందని అన్నారు.

# గూడెంలో ఎన్నికల శంఖారావం పూరించనున్న ప్రవీణ్‌కుమార్

- నేడు ఆర్ఎస్పీ కొత్తగూడెం రాక
- వేలాది మందితో భారీ బహిరంగ సభ
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అగ్రవర్ణ ఆధిపత్యంలో ఉన్న బీఆర్ఎస్ పాలనను కూకటివేళ్లతో పెకిలించేందుకు నడుంబిగించిన బీఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బుధవారం కొత్తగూడెం రానున్నారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్పీ పర్యటన వివరాలను తెలిపారు. స్థానిక పాత డిపో సెంటర్ నుంచి వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా సూపర్‌బజార్ నుంచి బస్టాండ్‌కు చేరుకొని అక్కడ అమరవీరులకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించనున్నారని అన్నారు. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారని అన్నారు. పార్టీ అంతర్గత సర్వేలలో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలలో కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు ఖాయమని అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువజన, మహిళా విభాగం నాయకులు, స్వేరో దాని అనుబంధ సంఘాల నాయకులు, బహుజన వాదాన్ని బలపర్చే వారు, ప్రజలు అధిక సంఖ్యలో పాలొనగని విజయవంతం చేయాలని కోరారు. గంధం మల్లికార్జున్‌రావు, సాయి, చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.




## పీహెచ్‌సీని సందర్శించిన డీఐవో బాలాజీ

చంద్రుగొండ, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ మణికంఠలు చంద్రుగొండ పీహెచ్‌సీని సందర్శించారు. ఫీల్డ్, పీహెచ్‌సీలో జరిగే వ్యాధి నిరోధక టీకాలు మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం ఐఎంఐ సెషన్‌లను అందరూ ఉపయోగించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన అయ్యన్నపాలెంలో జరిగే ర్యాపిడ్ ఫీవర్ సర్వే ఇంటింటి సర్వే, డ్రైడే కార్యక్రమాలను సందర్శించారు. ఇంటి చుట్టుపకనకల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ తనూజ, సీహెచ్‌వో నాగభూషణం, ఫార్మాసిస్టు లక్ష్మీ, స్టాఫ్ నర్సు అనీత, రజిని, ఏఎన్ఎం రమణమ్మ, సిస్టర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన మెకానిక్ యూనియన్ మెంబర్లు

పాల్వంచ, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలో ఉన్నటువంటి కామిశెట్టి సాంబశివరావు అనే మెకానిక్ మేస్త్రీ ఆరోగ్యం బాగోలేదని తెలుసుకున్న మెకానిక్ యూనియన్ మెంబర్లు, ఆటో మొబైల్స్, రేబోరింగ్ వారిచే రూ.21,500 నగదును ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ సమ్మయ్య, గుమ్ము, కోసూరు సతీష్, అనీల్, విశ్వసాయి, ఆటో మొబైల్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగింపు

- నాయకుల విగ్రహాలకు, పార్టీ దిమ్మెలకు ముసుగులు
- వాహనాల తనిఖీ ముమ్మరం

జూలూరుపాడు, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రెవెన్యూ పోలీస్ సిబ్బంది అప్రమత్త య్యారు. మంగళవారం మండలంలో కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు, కటౌట్లు, హోర్డింగ్‌లు తొలగింపజేశారు. అదే విధంగా వివిధ రాజకీయ పార్టీల దిమ్మెలకు, నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. గోడలపై రాతలను చెరిపివేశారు. జిల్లా సరిహద్దు గ్రామమైన వినోభానగర్ చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ ముమ్మరంగా చేశారు. ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఏ వ్యక్తులైనా ప్రయాణం చేసేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు ఉంటే వాటికి ఆధారాలు చూపించాలని, లేనియెడల ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. చెక్‌పోస్టును ఆర్‌వో అధికారి సత్యప్రసాద్ పరిశీలించారు.

## కొనసాగుతున్న అల్పాహారం కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



పాఠశాల విద్యాశాఖ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం నాల్గవ రోజు మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగింది. స్కూల్ హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ మొరిశెట్టి భవాని ప్రసాద్, నరసింహారావుల సహకారంతో విద్యార్థులకు ఇడ్లీలు అందించారు. దగ్గరుండి వడ్డించి వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వనిత విజయం అధ్యక్షురాలు వందనపు లక్ష్మీ, వందనపు రామారావు, నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్లు శౌరి ఇన్నయ్య, షాజియా తబ్బుమ్, సీఆర్పీ రమేష్‌లు పాల్గొన్నారు.

## పోలీసు వాహన తనిఖీలు

ములకలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ములకలపల్లి మండలంలో ఎస్సై సాయికిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చి పోయే వాహనాలను ఆపి అక్రమంగా మద్యం, డబ్బు తరలిస్తున్నారా..లేదా అనేది తనిఖీలు చేసి వాహనపత్రాలు లేకపోతే వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్టీల నాయకులు, ప్రజలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘనకు పాల్పడవద్దని, సరిహద్దుల నుంచి అక్రమంగా డబ్బు, మద్యం వస్తే చర్యలు తీసుకుంటామని, అలాగే ఎవరైనా రూ.50వేల కంటే ఎక్కువగా నగదు తీసుకువెళ్తే సరైన పత్రాలు చూపకపోతే వాటిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.




## కొత్తగూడెం టిక్కెట్ కాంగ్రెస్‌కే ఇవ్వాలి

- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం టిక్కెట్ కాంగ్రెస్‌కి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు రాయల శాంతయ్య, ఏ బ్లాక్ అద్యక్షుడు చావా వీరయ్య చౌదరిలు అన్నారు. స్థానిక సూర్యాప్యాలెస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఎక్కువ, అధిష్టానం ఆలోచన చేయాలని, కొత్తగూడెం టిక్కెట్ బీసీలకే కేటాయించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కంచుకోట కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ నియోజకవర్గానికి కేటాయించాలని, లేకపోతే నిరసన చేయడం తప్పదన్నారు. ఈ సమావేశంలో బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, చింతలపూడి రాజశేఖర్, పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజు, కాలం నాగభూషణం, గులాం మతిన్, చారి, జరీనా, మ హ్మద్ ఫక్రుద్దీన్, ఫైజుద్దీన్, ఖాదర్, సుబ్బారెడ్డి, పాంచాల నాగభూషనం, కలిపాక సత్యనారాయణ, సారంగపాణి, నాగేంద్ర, మొద్దు శ్రీను, థామస్, సాంబయ్య, దేవ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై జీఎంకు వినతి

కొత్తగూడెం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్ సీహెచ్‌పీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఏరియా జీఎం శాలెంరాజుకు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ వినతి పత్రాన్ని అందించారు. ముఖ్యంగా కన్వీనెన్స్, ఇన్సెంటీవ్, డస్ట్ ఎలవెన్స్, లిఫ్టుల రిపేర్లపై ఆయన జీఎంకు విన్నవించారు. జీఎం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ కేవీ రావు, నాగేందర్, డి.రమేష్, యశ్వంత్‌రెడ్డి, ఈశ్వర్, నగేషన, బి.నగేష్, ఫిట్టర్ ఆర్‌వీఎన్ నాగేందర్‌లు పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యంతో విజేతలుగా నిలవాలి






**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :**
క్రీడా నైపుణ్యంతో విజేతలుగా నిలవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ లెవల్ కబడ్డీ, బాల్‌బ్యాట్మెంటన్‌లు ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణి క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి ఆటలో క్రీడా స్ఫూర్తి ప్రదర్శిస్తే తప్పక విజేతలుగా నిలుస్తారని అన్నారు. కోల్ ఇండియా స్థాయిలో ప్రతిభ నిరూపించుకుని సింగరేణి కీర్తి చాటలన్నారు. తొలుత క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య, డీజీఎం(పర్సనల్) ఎస్ రమేష్, లక్ష్మీపతిగౌడ్, సింగు శ్రీనివాస్, యూనియన్ల నాయకులు వి.ప్రభాకర్‌రావు, నాగరాజు, శ్రీలత, ప్రసాద్, జాన్, కిషన్, పాసినెట్, జాన్‌వెస్లీ పాల్గొన్నారు.



## నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**-ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరగవు**

**-నంబర్ ప్లేట్ లేకపోతే వాహనాన్ని సీజ్ చేస్తాం**

**-సిఐ రామాకాంత్**

**మణుగూరు క్రైమ్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణు గూరు డీఎస్పి పర్యావేక్షణలో మణుగూరు పోలీసులు సిఐ రామాకాంత్ తన సిబ్బందితో మణుగూరు పట్టణం లో వాహనా లకు నంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న, నంబర్ కనిపిం చకుండా చేసి వాహనాలు నడుపుతున్న వాహనాలపై అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం ట్రాఫిక్ రూల్స్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర భ్ంగా సిఐ.మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లను కలిగి ఉండాలని, నంబర్ లేని వాహనాలపే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కువ మంది అతివేగం, నిర్లక్ష్యం, ట్రిబుల్ రైడింగ్, ఓవర్ టేకింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రహదారిపై ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలపరాదన్నారు. పట్టణంలోని వైట్‌లైన్ దాటి రోడ్లపైన పార్కింగ్ చేసిన వాహనాలను గుర్తించి సీజ్ చేసి ఠాణాకు తరలించడం జరుగుతుందని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం అంబేడ్కర్ కూడలిలోని వ్యాపారులకు పలు సూచనలు చేశారు. మండలప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్సైలు శ్రీనివాస్, రాజేష్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- సానుకూలంగా స్పందించిన జాయింట్ కమిషనర్**

**- టిసిటిఎన్‌జివోసిఎ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్రావు**

**ప్రభాతవార్త, ఖమ్మం అక్టోబర్ 10 :**
తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న వివిధ కేడర్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కమర్షియల్ టాక్స్‌సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వంగా వెంకటేశ్వర్రావు కోరారు. మంగళవారం ఖమ్మంజిల్లా బ్రాంచి తరపున ఉద్యోగులు ఎదుర్కొంటున్న సత్వర సమస్యలపై జరిగిన సమావేశంలో చర్చించడం జరిగింది. జిల్లా కార్యవర్గ బృందం ఖమ్మంజిల్లాకు విచ్చేసిన కమర్షియల్ టాక్స్ జాయింట్ కమీషనర్ వి. శ్రీనివాసరెడ్డిని స్వయంగా కలిసి విన్నవించారు. వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలతో కూడిన మెమొరాండం సమర్పించిన అనంతరం కమీషనర్ సానుకూలంగా స్పందించారని వివరించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా బృందంతో పాటు కార్యదర్శి కొండవీటి లక్ష్మీదేవి, అసోసియేట్ ప్రెసిడెంట్ తూమాటి రాంబాబు, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు మహ్మద్ ముజాహిద్‌పాషా ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందచేసి శాలువతో సత్కరించారు. తమ శాఖ ఉద్యోగుల సమస్యలను సానుకూల వాతావరణంలో సానుభూతితో పరిశీలించిన కమీషనర్‌కు సంఘం తరపున అధ్యక్షులు వెంటేశ్వర్రావు కృతఘ్నతలు తెలిపారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా వాలీబాల్, యోగా ఎంపికలు

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 ఇయర్స్ వాలీబాల్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు, అండర్ 14, 17 బాలబాలికల యోగా జిల్లా జట్ల ఎంపికలు ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 13వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి 9వ తరగతి, పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 1.1.2007 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని, అండర్ 14 వయస్సు ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు 1.1.2010 తర్వాత జన్మించిన వారు అర్హులు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్సు, తప్పనిసరిగా తీసుకొనిరావాలని, అలాగే ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న క్రీడాకారులు 10వ తరగతి మెమో, ఏ కాలేజీలో అయితే చదువుతున్నారో ఆ కాలేజీ స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్సు తీసుకొని వచ్చిన వారిని మాత్రమే ఎంపికలకు అనుమతిసానతరని చెప్పారు.

## వాహనాల ముమ్మర తనిఖీ



**- రూ.1.20 లక్షల నగదును సీజ్ చేసిన వన్‌టౌన్ పోలీసులు**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:**
సాధారణ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ పోలీసులు అప్రమత్తం అయ్యారు. కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆర్వాతే వదిలేస్తున్నారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధృవపత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. లక్షా 20 వేల నగదును సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ ఎం. కరుణాకర్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెసల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో పట్టుబడిన డబ్బులకు సరైన ఆధారాలను చూపితే ఆ డబ్బులను తిరిగి ఇచ్చేయడం జరుగుతుందని అన్నారు. సరైన ధృవపత్రాలు లేకుండా డబ్బులు తరలిస్తే కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహన తనిఖీలను ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలని, వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు బి.శ్రీనివాస్, జి.విజయ, హెచ్‌సీ గని, సిబ్బంది వీరన్న, శంకర్ చారీ, సంపత్‌లు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో కఠిన కారాగారశిక్ష

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:**
గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగారశిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.మహేష్ తమ సిబ్బందితో 13.10.2019న ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహన చెకింగ్ చేస్తుండగా మారుతీ సుజుకి కారు నంబర్ టీఎస్ 29 ఎఫ్ 8568 కారులో హైదరాబాద్ నల్గొండ జిల్లాకు చెందిన మాలోత్ వినోద్, సపరిత్ అనీల్, బానోత్ శివ, బానోత్ శంకర్‌లు ఒరిస్సా రాష్టంలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొని అధిక లాభాలు పంచుకుందామని 10 ప్యాకెట్ల గంజాయి 61.210 కేజీల గంజాయి దొరుకగా వారు నేరం ఒప్పుకున్నారని, పంచనామా ద్వారా అట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నాడు. అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.స్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురి సాక్షులను విచారించారు. పై ముగ్గురికి ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కాగారా శిక్ష, ముగ్గురికి, ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు జరిమానా ముగ్గురికి విధిస్తూ తీర్పు చెప్పారు. నాల్గవ ముద్దాయి నల్గొండ జిల్లాకు చెందిన బానోత్ శంకర్‌పై కేసు కొట్టివేస్తూ విడుదల చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఏఎస్ఐ గంజి శశిధర్‌లు సహకరించారు.

## ఎరుకల సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**10లక్షల ఓటింగ్ ఉన్న వివక్షత విడనాడాలి**

**రెండు సీట్లు కేటాయించాలని వినతి**

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 10 :**
రాష్ట్ర వ్యాప్తంగా ఎరుకల సామాజిక వర్గానికి ప్రతిసారి ఎన్నికల్లో సీట్లకోసం పోటీచేయాడానికి అర్హత ఉన్నప్పటికి అన్యాయమే జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ప్రతినిధి పాలకుర్తి నాగేశ్వర్రావు అన్నారు. టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి ద్వారా ఢిల్లీ లో స్ర్కీనింగ్ కమిటీ ఎదుట నాగేశ్వర్రావు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని దరఖాస్తు చేసిన వివరాలను మంగళవారం పత్రికలకు విడుదల చేశారు.



రాష్ట్రంలో గత 30 ఏళ్ల నుంచి లంబాడీ, కోయ జాతులకు మాత్రమే టిక్కెట్లు కేటాయిస్తున్నారని గిరిజనులకు రిజర్వు చేసిన 12 స్థానాల్లో ఎరుకలకు ఒక్క స్థానం కూడా అవకాశం ఇవ్వకుండా అన్యాయం జరుగుతుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికలలో 10 లక్షలమంది ఓటర్లున్న ఎరుకలను దృష్టిలో పెట్టుకుని కనీసం ఈసారైనా రెండు సీట్లుకేటాయించాలని కోరారు. ఢిల్లీలో ఎఐసిసి కార్యదర్శి మురళీధర్ ను స్వయంగా కలిసి అందజేసిన దరదఖాస్తులో కరడుగట్టిన కాంగ్రెస్ వాదిగా ముద్రపడిన తనకు వైరా అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌గా డిసిసి ఉపాధ్యక్ష పదవిలో కార్యదర్శి హోదాలో జిల్లా వ్యాప్తంగా ఎరుకలను సంఘటిత పరచి ఓటు బ్యాంక్‌ను సిద్ధం చేసిన తరుణంలో స్ర్కీనింగ్ కమిటీ వడబోత దరఖాస్తులో తనపేరు ముందుందని వివరించారు. నగరంలో 16డివిజన్లకు ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్న తరుణంలో 4 పర్యాయాలు కాంగ్రెస్ కార్పొరేటర్‌గా ప్రజల్లో పార్టీ ప్రతిష్టను పెంచిన నాగేశ్వర్రావు వైరా ఎంఎల్‌ఏ అభ్యర్థిగా టికెట్‌ను ఆశిస్తూ పార్టీ ప్రతిష్టే ధ్యేయంగా పనిచేస్తున్న తాను నియోజకవర్గంలో ప్రజల ఆదరాభిమానాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# అడుగడుగునా నిఘా

**రంగంలోకి దిగిన ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం,అక్టోబర్ 10, ప్రభాతవార్త ః**
స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ జరిగేలా అదికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలలో ఓటర్లను డబ్బు, మద్యం, ప్రలోబాల నియంత్రణకై ఎంసీసీ, ఫ్లయింగ్ స్క్వాడ్,



ఎస్ఎస్టీ బృందాలను నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాఓ 15ఫ్లయింగ్ స్క్వాడ్, 24ఎంసీసీ, 15ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం 8గంటల షిఫ్ట్ చొప్పున 24గంటలు ఈ బృందాలు పనిచేస్తాయన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లో ఒక ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ , పోలీస్, వీడియో గ్రాఫర్ ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, డీఆర్డీవో విద్యాచందన, సీపీఓ ఏ శ్రీనివాస్, జిల్లా పవుసంవర్ధక అధికారి వేణుమనోహర్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మీడియా సెంటర్ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,అక్టోబర్ 10, ప్రభాతవార్త ః**
నూతన కలెక్టరేట్‌లోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సెల్‌ను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలో టెలివిజన్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంబంధ వార్తలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు చేరవేయానల్నారు. ఎన్నికల సంబంధిత ప్రకటనలు, ప్రచారాలపై గటిష్ట నిఘా పెట్టాలన్నారు. ప్రకటన, ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ఖర్చు విషయమై రెట్ కార్డును పొంది, ఆ ప్రకారం ఎప్పటికప్పుడు సంబంధిత పార్టీ అభ్యర్డుల ఖర్చులో పొందుపర్చే విధంగా వ్యయ పరిశీలకునికి సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమైందనవని, సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎంఏ గౌస్, అదనపు పౌరసంబందాల అదికారి వి శ్రీనివాసరావు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు వివిఆర్‌ఆర్‌పి పణికుమార్, సీనియర్ పాత్రికేయులు ఎన్ వెంకట్రావు, డీపీఆర్వో కార్యాలయ టైపిస్టు ఎస్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఎవరైనా పార్టీ గెలుపే లక్ష్యం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల పోస్టర్ ఆవిష్కరణ**



**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 10 :**
కాంగ్రెస్‌లో అభ్యర్థులు ఎవరైనా పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన 100రోజుల్లోనే వాటిని అమలు చేస్తామని తెలిపారు. ఎలక్షన్‌కోడ్ అమల్లో ఉన్నందున అధికారులు బిఆర్‌ఎస్ మత్తు వీడి నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటించాలని సూచించారు. నగరంలో ప్లెక్సీల తొలగింపులో కొంతమంది అధికారుల తీరు ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా ఉందని బిఆర్‌ఎస్ పార్టీ నేతల ప్లెక్సీలను తొలగించకుండా ముసుగు కప్పి ఉంచుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్లెక్సీ మాత్రం తొలగాస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు అన్ని విధాల సహకరిస్తుందని అధికారులు ఇప్పటికైనా బిఆర్‌ఎస్ మత్తు వీడి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి 24 గంటలు గడుస్తున్నప్పటికీ అధికారులు ఇంకా బిఆర్‌ఎస్ మాయలో నే ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బోర్డు లను మాత్రమే తొలగించారని అధికార పార్టీ బోర్డులు తొలగించడం లేదని ఆరోపించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికార పార్టీ బోర్డులను తొలగిం చకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తొలగి స్తారని హెచ్చరించారు. వాల్‌పెయింట్స్ కి సంబం ధించి నగరంలో బిఆర్‌ఎస్ వి కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయని కాంగ్రెస్‌వి మాత్రం ఎక్కడో ఒకటి మాత్రమే ఉన్నాయని వాటికి మున్సిపల్ కమీషన్ 4లక్షల 14వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటది అన్నారు. ప్రభుత్వ అధికారుల తీరు ఇప్పటికైన మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను బూత్, డివిజన్ అధ్యక్షులతో కలిసి ప్రతి గడపకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని ఈ సారి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వందరోజుల్లోనే కాంగ్రెస్ హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రచారాలు ముఉమ్మరం చేయాలని కాంగ్రెస్ కార్యాచరణ ప్రణాళిక ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు. వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కొప్పెర సరిత ఉపేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, 8వ డివిజన్ అధ్యక్షురాలు కొత్తపల్లి పుష్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటే బాబా, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంటెముక్కల నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, సయ్యద్‌గౌస్, సయ్యద్ మహ్మద్, బోజెడ్ల సత్యనారాయణ, షేక్ రజి, కొలికలపొంగు రమేష్, సక్రు, ఖదీర్, జానిపాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్స్ ప్రింటర్స్ ఫ్లెక్సీలపై తమ డిటైల్స్ ప్రింట్ చేయాలి

**-ఎన్నికల అధికారి ఆర్ఓ ఆదర్శ్ సురభి ఐఏఎస్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినందున ఎన్నికల అధికారి ఆర్ఓ ఆదర్శ్ సురభి ఐఏఎస్ మంగళవారం ఖమ్మంలో ఉన్నటువంటి ప్రింటింగ్ ఫ్లెక్స్, డిటిపి సెంటర్స్ వారితో మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రింటింగ్ ప్రెస్ ఫ్లెక్సీ ప్రింటర్స్ వాళ్ళందరూ ఎవరు ఏం ప్రింట్ చేసిన దానిపైన ప్రింటర్ నేమ్, మొబైల్ నెంబర్ అడ్రస్ కనిపించేలా ఉండేలా ప్రింట్ చేయాలని ఆదేశించారు. ఏ ప్రింటింగ్ ప్రెస్ వాళ్ళు ఎన్ని ప్రింట్ చేశారు, ఏ పబ్లిషర్‌కి ప్రింట్ చేశారు అనే డిటెయిల్స్‌ని రిటర్న్ ఆఫీసర్‌కి తక్షణమే అందజేయాలని ఆదేశించారు. లేనిచో ఎన్నికల చట్ట ప్రకారంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఒకవేళ ఎవరైనా ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ వాళ్ళు వారి నేమ్, మొబైల్ నెంబర్, అడ్రస్ లేకుండా ప్రింట్ చేసినచో తక్షణమే అధికారులు అది ఎవరు ప్రింట్ చేశారనేది కనుక్కొని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నగరంలో పల్సర్ మానియా 2.0 స్టంట్ షో

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
వెంకటరమణ బజాజ్ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో పల్సర్ బైక్‌తో గోస్ట్ రైడర్లు అబ్బురపరిచే విన్యాసాలు ఆహుతులను అలరించాయి. గోస్ట్ రైడర్లు పల్సర్ బైక్‌తో చేసే విన్యాసాలు చూడడానికి ఖమ్మం ప్రజలు భారీగా పెవిలియన్ గ్రౌండ్‌కు తరలివచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా వెంకటరమణ బజాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండి రిజిస్ట్రేషన్ చేసుకున్న యువకులకు గోస్ట్ రైడర్స్ స్టంట్స్ చేసే విధంగా శిక్షణ ఇచ్చి పల్సర్ బైక్‌తో స్టంట్స్ చేయించారు. స్టంట్స్ చేయడానికి యువకులు ఆసక్తి చూపించారు. ఖమ్మంలో పల్సర్ స్టంట్ షోను వివిసి, వీఆర్‌ఏ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. అనంతరం



నూతన పల్సర్ ఎన్ 150 బైక్‌ను వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, బజాజ్ తెలంగాణ ఆర్ఎం సాయి హరి ఇరువురు కలిసి లాంచ్ చేయడం జరిగింది. స్టంట్ షో ప్రత్యేకత గురించి అహుతలకు వివరించారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో, ముఖ్య పట్టణాలలో పల్సర్ మానియా 2.0 స్టంట్ షోస్ జరుగుతు న్నాయని, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కంప్లీట చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో పల్సర్ స్టంట్ షో నిర్వహించే అవకాశం ఖమ్మం పట్టణానికి ఇచ్చి నందుకు బజాజ్ తెలంగాణ ఏరియా మేనేజర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ బజాజ్ డైరెక్టర్ వంకాయలపాటి వీరేన్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర సర్వీస్ ఆర్ఎం స్టాలిన్, తెలంగాణ రాష్ట్ర బజాజ్ ఏఎస్ఎం ఆర్జు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :*



మణుగూరు మండలం విజయనగరం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కంటెం సురేష్‌తోపాటు మరి కొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన అందరికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవీరావు, పుచ్చకాయల శంకర్, పాల్వంచ రాములు, టీవీ సుబ్బారెడ్డి, తాటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**-మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :*



ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని విఠల్‌రావునగర్‌లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. తొలుత హెల్త్ క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, రమాదేవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఎక్సలెంట్..

**-తలసేమియాతో వ్యాధితో బాధపుడుతున్న**

**చిన్నారికి రూ.1లక్ష 26వేలు ఆర్ధికసాయం.**

*మణుగూరు రూరల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

మణుగూరు మండల కేంద్రంలోని ఎక్స లె ంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్ధులు,అధ్యాపక బృందం,మేనేజ్‌మెంట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఫ్లైలట్ కాలనీ బ్రాంచ్ ఉన్నత పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న చిన్నారి కె.షన్ముఖ్ తలసేమియా వ్యాధితో గత కొంత కాలంగా బాధపుడుతోంది.ఆపరేషన్ చేయాలంటే సుమారు రూ.15లక్షల వరకు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులు పేద వారు కావడంతో..తొటి విద్యార్ధులు స్వచ్ఛంధంగా ముంద్కుఉ వచ్చి తమ వంతు సాయంగా రూ.81,083 అందజేయగా, ఉపాధ్యాయ బృంధం రూ.34,916 అందజేశారు. ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం రూ.10వేలు మొత్తంగా రూ.1,26,000ల చెక్కును పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు చేతుల మీదుగా విద్యార్ధినీ తల్లిదండ్రులకు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.




# గులాబీ జెండా ఎగరువేయడం ఖాయం

**అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి**

**రేగా కాంతారావు**

*పినపాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఎంతో అభివృద్ధి చేశానని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి మళ్లీ గులాబీ జెండాను నియోజకవర్గంలో ఎగురవేద్దామని రేగా కాంతారావు అన్నారు మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన 23 గ్రామ పంచాయతీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా భావించి పార్టీ బలోపేతం చేస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే వివరించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాబోయే 47 రోజులు గ్రామాల్లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు విస్తృతంగా పర్యటించి తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసే పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. గతంలో పోలిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనుల కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాలకు సిఎం కేసిఆర్ అండగా నిలుస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రఅవిర్భావం తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన సిఎం కేసిఆర్‌కు అందరూ అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తనను నియోజకవర్గ ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారఆవు అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసే నాయకుడిని ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, ఆత్మకమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, యువజన సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయులు దాట్ల వాసుబాబు, రాయల సత్యనారాయణ, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలి

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 10 :*



సింగరేణి సంస్థలో పని చేస్తూ మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్ సూపర్‌వైజర్లు, ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవో ఓసీ-2లో జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. జాతీయ సంఘాలు, ఇతర సంఘాలతో ఇప్పటికే యాజమాన్యం ఒప్పందం చేసుకుందని ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్‌లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అంటూ నిబంధనలు విధించారని అన్నారు. ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తక్షణమే కంపెనీ విడుదల చేసిన సర్క్యులర్‌లో నిబంధనలు మార్పులు చేయాలని అన్నారు. తొలుత ఇదే అంశంపై ఏరియా డీజీఎం(పర్స నల్)కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు రాంనర్స య్య, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీను, పుల్లారావు, రవికుమార్, శ్రీనివాసరావు, సాయిప్రకాష్, పాపారావు, జానకి ప్రసాద్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ఎస్సై విజయ లక్ష్మి, పోలీస్ సిబ్బంది సాధారణ తనిఖీలు చేస్తుండగా కేరళ రాష్ట్రంకు చెందిన మహమ్మద్ నర్షిడ్ బ్యాగ్‌లో 10 కిలోల గంజాయినీ ఒరిస్సాలో గల జగధల్ పూర్‌లో కొనుగోలు చేసి కేరళలో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. నిందితుడిని అదుపులోకి పోలీసులు విచారించగా కేరళకు చెందిన ముంతసర్ అను వ్యక్తి యొక్క ఆదేశాల మేరకు జగదాల్పూర్ చెందిన భన్ని బాయ్ అను వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లుగా ఒప్పుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ 2.5లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ మేరకు భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నింధితుడిని రిమాండ్‌కు తరలించారు.

## ప్రజలు పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఇంటివద్దకే తపాలా సేవలు**

*అశ్వాపురం,అక్టోబర్10,ప్రభాతవార్త.*

కేంద్రప్రభుత్వం ప్రతి పల్లెలో పోస్టాఫీస్‌ను ఏర్పాటుచేసి దాని ద్వారా అందిస్తున్న సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఐపీఓ సుచేందర్ కోరారు.మంగళవారం మొండికుంట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఏర్పాటుచేసిన పోస్టల్ డాక్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతా 250రూపాయలతో ప్రారంభించవచ్చని,లక్షా యాభైవేలు మించకుండా పొదుపు చేసుకోవచ్చని తెలిపారు.టైమ్ డిపాజిట్,రికరింగ్ డిపాజిట్,మంత్లీ ఇన్‌కం స్కీం,సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీం,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్,కిసాన్ వికాస పత్రం,నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్,సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్,ఐపిపిబి,ఇన్సూరెన్స్ సేవల గురించి వివరించారు.ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరిగా మారిన నేపథ్యంలో ప్రజల ఇంటివద్దకే వెళ్ళి సేవలు అందించాలని తపాలాశాఖ నిర్ణయించిందన్నారు.300రూపాయలు చెల్లిస్తే 10లక్షల రూపాయల ప్రమాద బీమా పోస్టల్ కార్యాలయాలలో అందుబాటులో వుందన్నారు.పోస్టల్ కార్యాలయాలలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో వున్నాయని అకౌంట్ కావాలనుకున్న వారు సమీప పోస్టాఫీస్‌లో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఓలు సుధీర్,సత్యనారాయణ,అశ్వాపురం పోస్ట్‌మాస్టర్ సత్యభాస్కర్‌రెడ్డి,ఐపిపిబి తరపున జగదీష్,అశ్వాపురం,సారపాక పోస్టల్ ఉద్యోగులు,పోస్టల్ ఖాతాదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇష్టంగా విద్యను అభ్యసించాలి : జడ్జీ చంద్రికా రెడ్డి




*ఇల్లందు,అర్బన్,అక్టోబర్10, ప్రబాతవార్త:*
మనం చదివే చదువును కష్టంగా కాకుండ ఇష్టంగా చదువుకుంటే ఎంతటి కష్టమైన తరమైందైన సులువుగా అర్థమైతుందని ఇల్లందు న్యాయసేవాదికరసంస్థ చైర్మన్,ఇల్లందు కోర్టు న్యాయమూర్తి కీర్తి చంద్రికా రెడ్డి విద్యార్థులకు సూచించారు.మంగళవారం సాయంత్రం మండలంలోని రోంపేడు ఆశ్రమ బాలికపాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో అమె పాల్గొని మాట్లాడుతూ,తల్లిదండ్రుల ఆశయసాధన కోసం కష్టపడి చదవాలన్నారు.అనుకున్న లక్ష్యన్నిసాధించే వరకు పట్టిన పట్టును విడవద్దన్నారు.భట్టి చదువులకు స్వస్తీ పలకాలన్నారు.ఇదిఇలా ఉండగ మైనర్లు వివాహం చేసుకోవద్దని,అదేవిధంగ 18ఏళ్ళునిండినా ఇంట్లో తల్లిదండ్రులు వివాహం చేస్తా అన్నా తాము చదువుకుంటామూని ధైర్యంగా చెప్పాలన్నారు.మన అభివృద్ధి విద్యపై అధారపడి ఉంటదన్నారు.ఈ సమావేశంలో బార్ ఆసోసియోషన్ అధ్యక్షుడు మామిడి సత్య ప్రకాష్,జాయింట్ కార్యదర్శి కీర్తి కార్తీక్,కోశాధికారి ఉమామహేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం ఎల్ రవి,పీడీ శిరోమణి,పార్వతి, భద్రమ్మ, ఉపాద్యాయులు సిబ్బంది పాల్గొన్నారడు.

## అంతర్రాష్ట చెక్ పోస్టును తనిఖీ చేసిన ఏసీపీ, ఆర్డీవో




*సత్తుపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
కేరళ ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించడంతో సోమవారం నుండి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి విచ్చింది. దీనిలో భాగంగా అంతర్రాష్ట చెక్ పోస్టులను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం సీపీ విష్ణు ఎస్. వారియర్ ఆదేశాను సారం ఆంధ్రా సరిహద్దు రాష్ట్రమైన మేడిశెట్టివారిపాలెంలో ఏర్పాటు ఏసిన అంతర్రాష్ట చెక్ పోస్టును మంగళవారం కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసిపి బొజ్జా రామానుజంలు తనిఖీ చేశారు . ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర సరిహద్దులలో ఉన్నటువంటి చెక్ పోస్టులలో వచ్చే పోయే ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసి మద్యం, నగదు తదితర ఆధారల్లేనటువంటిని ఎన్నికల నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ఆర్డీవో, ఏసీపిలు కింది స్థాయి సిబ్బందికి సూచించారు. వారి వెంట తహసీల్దార్ యోగీశ్వరరావు, సీఐ జె. మోహన్‌బాబు, ఎంఈవో కృష్ణ, ఆర్ఐ నరేష్, ఎంపిడిఓ జయరామ్‌లు ఉన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన

*సత్తుపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం జేవీఆర్ ఓసీలోనల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ అయిన ట్రేడ్ మెన్ సోదరులకు, ఈపీ ఆపరేటర్లకు సేమ్ జాబ్ సర్ ప్లేస్ కల్పించాలని, కిష్టారం ఓసీ మేనేజర్ బుడగం రామకృష్ణకు మంగళవారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ నెల 7న కంపెనీ జారీ చేసిన సర్క్యులర్ వన్ టైమ్ మెజర్ కాకుండా ఎప్పటికీ ఉండేలా సర్క్యులర్ జారీ చేయాలని సత్తుపల్లి గనుల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలియజేసి అనంతరం ఓసీ మేనజర్లకు మెమోరాండం ఇవ్వడం జరిగిదని, జేవీఆర్ఓసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఫిట్ కార్యదర్శి జె. నర్సింహారావు, భద్రు,కిష్టారం ఓసీ జాయింట్ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ భరణిలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి అజ్మద్, అల్లి శ్రీనివాస్, ఎం. సాంబశివరావు, ఏవి. రమణ, అప్రోజ్ తదితరులున్నారు.

## రాజకీయ కుట్రలో భాగంగానే పోలీసుల దాడులు

*ఇల్లందు,అర్బన్,అక్టోబర్10,ప్రబాతవార్త:*



ఎన్నికల షేడ్యూడలు విడుద కావటంతో మా కార్యాలయం పై దాడి చేయటం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందుని ఎన్డీ రాష్ట్ర నాయకుడు అవునూరిమధు,గుండా ఎపీపీ ముక్తి సత్యం,ఏఐకైఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,మహబుబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి ఐలయ్యలుపోలీసులు ఎన్డీ కార్యాలయంపై దాడు చేయటాన్ని తీవ్రంగ ఖండించారు.మంగళవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారుపాల్గొని మాట్లాడుతూ,గత ఎన్నికల్లో సైతం ఇదే విధంగ దాడు చేసి భయబ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేశారన్నారు.జన జీవన ప్రవంతితో ప్రజాపక్షాన పోరాటం చేస్తున్న మధు వివరాలు అడగం వెనక కుట్ర ఉందన్నారు.తమను ఎన్నికల్లో పోటీ చేయవద్దని తాము పోటీ చేస్తే బిఆర్ఎస్ ఓడిపోతుందనిభయంతో అక్రమ దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు.ఈ విషయమై ఎన్నికల సంఘానికి,డీఎస్పీ,జిల్లా ఎస్పీ,డీజీపీలకు ఫీర్యాదు చేయనున్నట్లు తెలిపారు.పార్టీ కార్యాలయంపై దాడి చేయటాన్ని అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సర్పంచులు సరోజినిసంతు,నాయకులు యాకన్న,ఉమ్మర్, తుపాకుల నాగేశ్వరరావు,వై.ప్రకాష్,ప్రసాద్,డీ ప్రసాద్,జానకీ,చిరంజీవి,సారంగపాణి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల పేరిట బిఆర్ఎస్ ప్రజలను మోసం చేస్తుంది

*ఇల్లందు,అర్బన్ అక్టోబర్10, ప్రబాతవార్త:*



ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరిట ఇంకా ప్రజలను బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతనిధులు,నాయకులు మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు నీలపు రమేష్ ఆరోపించారు. ఈ సందర్భంగ అయన మాట్లాడు తూ ,అమలకు సాధ్యం కాని పథకాలనఉ ప్రవేశపెట్టి ప్రజలను సంవత్సరకాలంగ పార్టీ కార్యాలయం చుట్టు తిప్పుకోటంతో పాటు,సభలు,సమావేశాలలకు పిలిపించుకోని తీరా ఇప్పడు ఎన్నికల కోడ్ వచ్చిందని మరి కొన్ని రోజులుఅగాలని,ఎన్నికల తరువాత మళ్లీ అదికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ఏ అంటు ఇకా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు.ఎన్నికల ముందు అభివృద్ధి పనుల పేరిట హడావుడి శంఖుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయటం ఓట్ల కోసమే అన్నారు.ఏది ఏమైన బీఆర్ఎస్ చేస్తున్న ఓటు బ్యాంకురాజకీయాన్ని గుర్తించాలన్నారు.

## జీఎం కార్యాలయం ముందు ధర్నా



*ఇల్లందు,అర్బన్,అక్టోబర్10, ప్రబాతవార్త:*
కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించటంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అధికార పార్టీకి చేందిన యూనియన్‌నాయకులు చెపితేనే పని చేస్తున్నట్లు ఆరోపింస్తు జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగ ఏఐటీయుసీ అనుభంధ సింగరేణికాలరీ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచి కార్యాదర్శి ఎండీ నజీర్ ఆహ్మద్ మాట్లాడుతూ,అన్ని విభాగాలకు చెందిన కార్మికులు అనేక సమస్యలనుఎదరుకుంటుంటే వారి సమస్యలను పరిష్కరించాలని కోరగా మా మాటను పెడ చెవిన పెడుతూ ధ్వంద నీతిని ప్రదర్శిస్తున్నట్లు ఆరోపించారు.ఏదిఏమైన యాజమాన్యం కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ ధర్నాలోనాయకులు రాజారామ్, సుందర్, సంజీవ్,గుగులోత్ కృష్ణ,బోల్లెద్దుల శ్రీను,దాట్ల వెంకటేశ్వర్లు,ప్రసాద్‌రెడ్డి,పాపారావు,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,సారయ్య, ఇబ్రహీం,దూసా శ్రీను తదితరలు పాల్గొన్నారు.




ఎన్నికల నియమాలను విధిగా పాటించాలి : సిఐ

## పోలీస్ చెక్ పోస్టు ప్రారంభం

*గుండాల, అక్టోబరు 10 ప్రభాతవార్త :*



ప్రజలు వివిధ పార్టీల నాయకులు ఎన్నికల నియమ నిబంధనలను విధిగా పాటించాలని లేనియెడల చర్యలు తప్పవని సిఐ ఎల్ రవిందర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్ వద్ద జిల్లా యస్‌పి వినీత్‌జి ఆదేశాల మేరకు డియస్‌పి రమణమూర్తి సూచనల మేరకు పోలీస్ చెక్‌పోస్టును ప్రారంభించారు. పోలీసులు వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ రవిందర్ మాట్లాడుతూ 50 వేలకు మించి నగదుతో ప్రయాణం చేస్తే ఆధారాలు ఉండాలని లేనియెడల సీజ్ చేయబడుతుందని అన్నారు. అక్రమంగా పెద్ద



మొత్తంలోనగదు రవాణా చేస్తున్నట్లు అనుమానంగా ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని లేని యెడల చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అందరూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 12న వాహనాల లక్కీడ్రా

*ఇల్లందు,అర్బన్,అక్టోబర్10, ప్రబాతవార్త:*



సింగరేణిలో వివిధ విభాగాలకు అవసరమైన వాహనాల కోసం టెండర్లును అహ్వానించినట్లు జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ,గతం నెలలో టెండర్లు అహ్వానించగ 11 మంది దరఖాస్తు చేసుకోగా వారికి ఈ నెల 12న డ్రా తీయనున్నట్లు తెలిపారు.ఇలాంటి అనుమానాలకు తావు లేకుండా టేండర్లు తీయనున్నట్లు తెలిపారు. డ్రా రోజు మధ్యహన్నం 3:30గంటలలోపు కార్యాలయంకు చేరుకోవాలన్నారు.

## 12న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్10, ప్రభాతవార్త*
ఈ నెల 12న మున్సిపాలిటి పరిధిలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఉపాధ్యక్షుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, కిషోర్, సెక్రటరీ నాగమణిలు తెలిపారు. క్రీడాకారులు, వ్యాయామ ఉపాద్యాయులు ఉదయం 8గంటల కల్లా హాజరు కావాలని తమ వెంట పదొవతరగతి మెమో, మున్సిపాలిటి నుండి వయసు ద్రవీకరణ పత్రం తీసుకరావాలన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 25న సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# అడ్డొస్తే ట్రాక్టర్‌తో డీ కొట్టిస్తా- ఆ తర్వాత సెటిల్‌మెంట్

## - రెచ్చిపోతున్న ఇసుక దళారులు- ఆమ్యాల మత్తులో జోగుతున్న అధికారులు



దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :

ఎక్కడైనా దోచుకుంటాం..మరెక్కడైనా తవ్వుకుంటాం.. అడ్డుగా వస్తే, అడ్డంగా తొక్కిస్తాం..ఆ తర్వాత ఎలాగైనా సెటిల్‌మెంట్ ఉంటుంది కదా... ఇది ఇక్కడ మండలంలో ఇసుక మాఫియా ముఠా రెచ్చిపోతున్న తీరు. ఒక పక్కన ప్రభుత్వం ఇసుక ర్యాంపులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ఆధాయం సమకూర్చాలని చూస్తుంటే, అందుకు విరుద్ధంగా అధికారులు మాత్రం ఆమ్యాయాలకు కక్కుర్తి పడి ఇసుక దళారులను దొడ్డిదారిలో ప్రోత్సహిస్తున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో ఒకే ట్రాక్టర్ దళారీ ఇసుకను తరలిస్తూ అధికారుల కనుసన్నలలో పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం తెలుసుకున్న కొందరు పాత్రికేయులు కొందరు మంగళవారం దళారీ గుట్టు బయటపెట్టే ప్రయత్నం చేశారు. ఇక చూడండీ.. అతని వీరంగం అంతా ఇంతాకాదు సుమీ. తోక తెగిన కోతిలా చిందులు వేస్తూ , కాస్తంత మద్యం సేవించాడో ఏమో గానీ తన వెనుక ఉన్నది ఒక పెద్ద రాజకీయ నాయకుడని ,తనను ఎవరూ ఏమీ చేసేది లేదని, తన అక్రమాలకు అంతకీ అడ్డుగా వస్తే అక్కడే ట్రాక్టర్ తో తొక్కిస్తా, ఆ తర్వాత మా నాయకుడే లక్షల్లో సెటిల్‌మెంట్ చేస్తాడంటూ ధీమా గా దందా లు నడుపుతున్నాడంటే ఏ మోతాదులో పైత్యం ఉందో పాఠకులే అర్ధం చేసుకోవచ్చు మరి. అనధికారికంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకోవాల్సిన అధికారులు ఒకరిపై మరొకరు వంతులు వేసుకుంటూ మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రెవిన్యూ పరిదిలోనిదని అటవీశాఖాధికారులు, రిజర్వు ఫారెస్ట్ పరిధిలోదని రెవిన్యూ శాఖాధికారులు తప్పించుకుంటున్నారే తప్ప వారి విధులను వారు సక్రమంగా నిర్వహించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం మల్లెపూవుల వాగులో అక్రమంగా ఇసుక తరలలించడానికి వెళ్ళి ఓ కూలీ దుర్మణం పాలయ్యిందని కొందరు చర్చించుకుంటున్నారు. రెవిన్యూ పరిదిలో ఇసుక తరలింపులను అసలు పట్టించుకునే నాధుడే లేక పోవడంతో అక్రమార్కులకు చాలా సులువుగా ఇసుక తరలిస్తూ ధనార్జనే లక్ష్యంగా ట్రాక్టర్లను నడుపుతున్నారు. చూడటానికి మాత్రం నోట్లో వ్రేలు పెట్టినా ఏమి చేయాలో తెలియనంత అమాయకంగా కనిపిస్తారు.వారి అక్రమాలకు అడ్డు పడ్డప్పుడు మాత్రమే వారేమిటో చూపిస్తుంటారు.

***ట్రాక్టర్లకు నో నంబర్ ప్లేట్లు*** :. ఇసుక అక్రమ రవాణా చేసే సమయంలో వారి వాహనాలకు తగిన నెంబర్ ప్లేట్లు ఉండవు. అసలు డ్రైవర్‌లకు కొందరికి డ్రైవింగ్ లైసెన్సులే ఉండవు. ఏదేని ప్రమాదం చోటుచేసుకుంటే భాదిత కుటుంబాలకు దిక్కెవరని కొందరు భాదితులు మొరపెట్టుకుంటున్నారు.ఇదే తరహాలో పామాయిల్ ఫ్యాక్టరీ రహదారిలో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సెటిల్‌మెంట్ లు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. అంతేగానీ ప్రమాదాలకు కారకులలైన వారిపైన ,వారి వాహనాలపైన సంబంధిత రవాణా శాఖాధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నట్లు సమాచారం లేదు. అర్ధరాత్రి సమయాల్లో కూడా అక్రమంగా ఎర్రమట్టి దందాను యదేశ్చగా కొందరు ట్రాక్టర్ యజమానులు మధ్యం సేవించి రోడ్లపై అతి వేగంతో నడుపుతున్నారు. అప్పుడు కూడా ట్రాక్టర్లకు నంబర్లు ఉండవు. ఏదీ ఏమైనా భాద్యత గల ఓ పౌరుడు ఇచ్చిన సమాచారం మేరకు వార్తలను ప్రజలకు, అధికారులకు చేరవేయడమే పత్రికల ధర్మం కాబట్టి తెలియజేయాల్సి వస్తుంది. వీటిపై స్పందించాల్సిన అధికారులు మాత్రం ఆమ్యాయాలకు లోబడి పట్టించుకోవడం లేదని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

***డ్రైవింగ్ లైసెన్సులు ఊసే లేదు***

నడిరోడ్లపై మైనారిటీ యువకులు సైతం ట్రాక్టర్లను డ్రైవ్ చేస్తూన్నారు.పామాయిల్ మొక్కలకోసం వచ్చే పలువురిలో ఒకరు ఇద్దరు తప్పని సరిగా మైనారిటీ బాలలే ఉన్నారు. రదారిపై మొక్కలను వేసుకొని అతి వేగంతో ట్రాక్టర్ డ్రైవ్ చేస్తుంటే ప్రక్కన వెళ్ళే ద్విచక్రవాహన దారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయంటూ పలువురు ప్రభాతవార్త దృష్టికి తీసుకురావడం జరిగింది. పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. అంతేగాక స్వంత నంబర్ ప్లేట్ రిజిస్ట్రేషన్ వాహనాలతో వ్యాపారాలు చేస్తూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నారు.పబ్లిక్ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఐతే రోడ్డు టాక్స్ లు ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది కదా అంటున్నారు. ఇదంతా రవాణా శాఖాధికారుల కనుసన్నలలో జరుగుతందా..? లేక వారిని కూడా మభ్య పెడుతున్నారా...? అని ప్రజల సందేహం. ఏది ఏమైనా అక్రమార్కులకు పక్కాగా రోడ్డు టాక్స్, డ్రైవింగ్ లైసెన్సు,బ్యాడ్జ్, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్సూ , ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తదితర వంటివి అన్నీ ఉంటేనే రహదారిపైకి వాహనాలను అనుమతించాలని, లేని పక్షంలో ప్రజల ప్రాణాలకు రక్షణ భాధ్యత ఎవరదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




## సరిహద్దులో పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగం తగు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. పలు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు జరిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పరిమితికి మించి నగదు ఉంటే సీజ్ చేస్తున్నారు.

## పివైఎల్ మహాసభల పోస్టర్‌లు ఏర్పాటు



అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

ఈనెల 12,13 తేదీల్లో మహబూబాబాద్‌లో జరిగే ప్రగతి శీల యువజన సంఘం 8వ మహాసభల విజయవంతానికై ముమ్మరంగా పోస్టర్‌లను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం పలు చోట్ల గోడ ప్రతులను అంటించారు. అదే విధంగా మండలంలోని చెన్నాపురంలో పర్యటించి మహాసభలకు యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, మడకం దుర్గారావు, రాజారావు, రాజులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

బిఆర్ఎస్‌లో మంగళవారం పలు కుటుంబాలు చేరడం జరగింది. మండల పరిదిలోని నారాయణపురం గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాల వారు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్వగ్రామమైన తాటి సుబ్బన్నగూడెంలో జక్కుల రాంబాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మెచ్చా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ కంగాల పరిమేష్, జ్ఞానాల శివ, కాటూరి నాగేంద్ర, పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



మండల పరిధిలోని అంకమ్మచెరువు గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలను పురోహితుల శాస్త్రోక్తంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## బాధితునికి అండగా కాంగ్రెస్

### బీసీ బంధు చెక్కు అందజేత



కామేపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన నిరుపేద చల్ల వెంకటేశ్వర్లుకు బీసీ బంధు పథకంలో రూ.లక్ష చెక్కును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.ఆ చెక్కు పొరపాటున వేరే వాళ్లకు రావల్సి నీ పేరు మీద వచ్చిందని పేర్కొంటూ చెక్కును అతనికి అందించేందకు సంబంధిత అధికారులు నిరాకరించారు.దీంతో అతను కార్యాలయం ఎదుట న్యాయ పోరాటం చేశారు.బాధితునికి గ్రామ, మండల కాంగ్రెస్ కమిటీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు అండగా నిలిచారు.అందోళన కూడా పిలుపునిచారు.ఈ నేపథ్యంలో మంగళవారం బాధితునికి చెక్కును అందజేశారు.చెక్కు అందించి ఆదుకున్నందుకు అధికారులకు,న్యాయ పోరాటానికి బాసటగా నిలిచిన కాంగ్రెస్ శ్రేణులకు వెంకటేశ్వర్లు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెంజరమడుగు ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,కాంగ్రెస్ నాయకులు రవి, కోటయ్య, సీతారాములు, భూక్యా శ్రీరాములు, కోలా వెంకటేశ్వర్లు, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక శ్రాసవేత్తల బృందం పర్యటన

రాజాపేట ప్రభాతవార్త:

జాల గ్రామంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జాల సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఏరువాక శాస్త్రవేత్త మధు శేఖర్, ఏఈఓలు అంజయ్య, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

## పేటలో ఎన్నిక నియమావళి



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మరకు అశ్వారావుపేటలో ఎన్నిక నియమావళి చర్యలు షురూ చేశారు. ఈ క్రమంలో పట్టణంలో ప్రభావిత నాయకులకు చెందిన విగ్రహాలకు ముసుగులు వేశారు. అదే విధంగా రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించారు. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని అధికారులు కోరారు.

## ఎన్నికల నిర్వహణకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు

### -కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన 24 గంటలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అనుసరించి జిల్లాలో 3194 వాల్ పెయింటింగ్స్, 5435 పోస్టర్స్, 5280 బ్యానర్స్, ఇతర చోట్ల 370, అలాగే ప్రైవేటు స్థలాలలో సంబంధించి 1062 వాల్ పెయింటింగ్స్, 341 పోస్టర్స్, 150 బ్యానర్స్, ఇతర చోట్ల 5 తొలగించామని తెలిపారు.




# ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి...

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**కారేపల్లి, అక్టోబర్ 10, (ప్రభాతవార్త) :**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన క్రమంలో విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల కోడ్ నిబంధనలు కనుగుణంగా పనులు చేయాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయితీ కార్యదర్శులుతో ఎన్నికల కోడ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ఇతర



కార్యాలయాల్లో ప్రచారాలకు సంబంధించి ఏలాంటి కరపత్రాలు, ప్లెక్సీలు, వాల్ రైటింగ్ ఇలాంటివి పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల వేళలో బైక్ ర్యాలీలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా ఆయా పంచాయితీల పరిధిలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయితీలలో ఏలాంటి పనులు, క ఆర్యక్రమాలు న్విహించేటప్పుడు ప్రజా ప్రతినిధులను పిలవాల్సిన అవసరం లేదన్నారు. ఆయా పంచాయితీలలో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రభుత్వ వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను, సూచనలను తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకుని పని చేయాలన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా: మదన్‌లాల్

*-మదన్‌లాల్ సమక్షంలో 48 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక-నన్ను ఆశీర్వదించి గెలిపించండి: బానోతు మదన్‌లాల్*

**కొణిజర్ల,అక్టోబర్10,(ప్రభాతవార్త):**

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సమక్షంలో కొణిజర్ల మండలంలో కొణిజర్ల గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన 48 కుటుంబాలు బిఆర్ఎస్‌లో





చేరారు. మండల పార్టీ కార్యాలయం నందు బోడపోతుల బాబు సమక్షంలో కసిమల్ల సతీష్, కసిమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, చింతల రామలక్ష్మణులు, యామా సునీత ఆధ్వర్యంలో 5 కుటుంబాలు, వైఎస్ఆర్‌టిపి చింతల వాసు ఆధ్వరనయంలో 3 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బానోతు మదన్‌లాల్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడండి మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి, ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను మూడోసారి దీవించండి అని అన్నారు. నవంబర్30న జరిగే శాసనసభ ఎన్నికల్లో వైరా అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మరింత నియోజకవర్గ అభివృద్ధి కోసం మీ అందరికి అందుబాటులో ఉంటూ అండగా ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజా ఆదరణ వస్తుందని ఈ రాష్ట్రంలో కెసిఆర్ చేపట్టిన ప్రతి సంక్షేమం మరల కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి, ఏలూరు శ్రీనివాసరావు, జిల్లా



నాయకులు పొట్ల శ్రీనివాసరావు, పాముల వెంకటేశ్వర్లు, కిలారి కిరణ్‌కుమార్, జడల మల్లేష్‌యాదవ్, దొడ్డపనేని రామారావు, పొట్లపల్లి జీడయ్య, దావ విజయ్, చల్లగుండ్ల రమేష్, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మౌలానా, కల్వకుంట్ల వెంకటరత్నం, చల్లా నర్సింహారావు, మీటునాయక్ తదితరులు ఉన్నారు.

## ఎంబీసీ చెక్కులు అందచేయాలి



**కామేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

ఎంబీసీ చెక్కులను సత్వరమే అందజేసి ఆదుకోవాలని కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన ఎంబీసీ సంఘం జిల్లా నాయకులు సింగం వెంకన్న మంగళవారం కామేపల్లిలో నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు.ఎంబీసీ జాబితాలో పేర్లు ఉన్నా వారికి చెక్కులు అందజేయడంలో ఆలస్యం చేయవద్దు అన్నారు.లేని యెడల ఆందోళన చేస్తామన్నారు.కాగా ఈ విషయమై ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణగా మండలానికి ఇంకా ఎంబీసీ చెక్కులురాలేదని తెలిపారు.ఇందులో తమ జాప్యం ఏమీ లేదన్నారు.

## ఫ్లెక్సీలు, రాతలు తొలగింపు

**ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త) :**

ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండలం కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో బి.యాదగిరి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ సిబ్బంది గ్రామంలోని చౌరస్తాలలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. గోడలపై ఉన్న రాజకీయ నాయకుల సంబంధించిన రాతలను సున్నంతో తుడిపి వేశారు. ఎన్నికల కోడ్ అమలు కోసం అధికారులు, ప్రజలు సహకరించాలని ఎంపీడీవో కోరారు. ఆయన వెంట ఎంపీవో పద్మావతి, సిబ్బంది ఉన్నారు.

## 12న కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

**భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):**

12న బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగే కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్ పిలుపునిచ్చారు. పురపాలక కేంద్రంలో మంగళవారం మండల నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. నుండి వినోబా మందిర్ నుండి భారీ ర్యాలీగా నిర్వహిస్తూ బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశంలో పాల్గొం టున్నారని, దీనికి మండల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌ఈఐ ప్రతినిధులు, మహిళ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత్ లవ్‌కుమార్, జిల్లా కిసాన్ అధ్యక్షులు మరీ నరసింహారెడ్డి, రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన జిల్లా కో ఆర్డినేటర్ రమేష్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, కౌర్ కమిటీ నాయకులు రాఘవరెడ్డి, భూపాల్‌రెడ్డి, బందారు ప్రకాష్ రెడ్డి, జంగయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, కుక్క కుమార్, నాయకులు, జింకల కుమార్, జై సూర్య, భోగ స్వామి పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా వినోద్ నాయక్

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**

జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా తుర్కపల్లి మండలం మోతిరాంతండా గ్రామానికి చెందిన బానోత్ వినోద్ నాయక్‌ను నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు ఎనముల రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి, బీర్ల ఐలయ్య, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ధనవాత్ నాయక్, ధనవత్ భాస్కర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలలో అమలవుతున్న ఎన్నికల కోడ్ నిబంధనలు



**కారేపల్లి, అక్టోబర్ 10, (ప్రభాతవార్త) :**

మండల కేంద్రమైన కారేపల్లిలో పాటు గ్రామాల్లో పురవీధుల్లో పలు రాజకీయ పార్టీల నాయకుల వాల్ పోస్టర్లను గోడపై రాతలను తొలగించే పనిలో పంచాయితీ సిబ్బంది బిజీగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ ప్రకటించగానే కారేపల్లి పలు వీధుల్లో అఖిలపక్ష రాజకీయ నాయకుల వాల్ ఫోస్టర్లను, గోడపై రాసిన రాజకీయ పార్టీల స్లోగన్లను పంచాయితీ కార్యదర్శులు ప్రధాన వీధుల్లో వాల్ పోస్టర్లను తొలగించడంతో పాటు వివిధ పార్టీల జెండాలు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్స్ తీసివేస్తున్నారు. ఎన్నికల కోడ్ మధ్యాహ్నం 12:30కి ప్రకటించగానే గంట 2గంటల వ్యవధిలో మండలంలోని అనేక గ్రామాల్లో ఎక్కడైనా రాజకీయ నాయకులకు సంబంధించిన వాల్ పోస్టర్లు, గోడపై రాతలు ఉండరాదన్న ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు వివధ వీదుల్లో ప్రధాన కూడల్లో రోడ్డు మధ్య మార్గంలో ఉన్న లైట్ల స్తంబాలకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాల్ పోస్టర్లను తొలగించాలని ఎంపీడీవో ఆదేశాల మేరకు సిబ్బంది తొలగిస్తున్నారు. పంచాయితీ సిబ్బంది చేస్తున్న చర్యలకు పట్టణ ప్రజలు, సిబ్బంది చేస్తున్న పనికి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎంపీని కలిసిన గిరిజన ఆదివాసీ జేఏసీ నాయకులు



**కారేపల్లి, అక్టోబర్ 10, (ప్రభాతవార్త) :**

గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో పాటు ఖమ్మంలో మినీ ఐటీడిఏ ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజన ఆదివాసీ జేఏసీ నేతలు మంగళవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో ప్రధానంగా గిరిజన సంక్షేమం కోసం పలు అభివృద్ధి పనులను కీలక అంశాలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ చైర్మన్ యాకన్న దొర టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర నరేష్‌కుమార్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ, ఇల్లందు కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు పోశం, కొత్తగూడెం బీసీ సంఘం నాయకులు గణేష్ పాల్గొన్నారు.

## కామేపల్లి తహశీల్దార్‌గా సిహెచ్ సుధాకర్ నియామకం

**కామేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**

కామేపల్లి తహశీల్దార్‌గా సీహెచ్ సుధాకర్ నియమితులైయ్యారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన సుధాకర్ పదోన్నతి పై కామేపల్లి తహశీల్దార్‌గా మంగళవారం నియమితులైయ్యారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఉత్తర్వులను జారీ చేశారు.దీంతో నూతన తహశీల్దార్ సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు.ప్రస్తుతం కారేపల్లి డిప్యూటీ తహశీల్దార్ కె.లక్ష్మీ ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న విషయం విదితమే.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన వంద కుటుంబాలు



కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్, టిడిపిల నుంచి 100 కుటుంబాలు మంగళవారం జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా జట్పిటిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న, చేసిన అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు, గ్రామంలో ప్రతి దళిత కుటుంబానికి ఆర్థికాభివృద్ధికి దళితబంధు, సిసి రహదారులు, అంతర్గత రహదారులు, గ్రంథాలయం, అలుగు వాగుపై బ్రిడ్జి నిర్మాణం, ఆసరా పింఛన్లు తదితర మౌలిక వసతులు, గ్రామం ఇరువైపులా బిటి రోడ్లు, కోట్లాది రూపాయలతో కేవలం, తాళ్ళూరు వెంకటాపురంలో మాత్రమే కేటాయించి అభివృద్ధి చేయటం పట్ల బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండేందుకు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా అండగా ఉంటామని వివరించారు. పార్టీలో చేరిన వారిలో మోదుగు సుదర్శన్, అరిగెల బాబు, మోదుగు రవి, మోదుగు ప్రభాకర్‌రావు, పుల్లయ్య, మోదుగు స్వరాజ్యం, అరిగెల రమేష్, రావూరి నవీన్, ధర్మారావు, ప్రభాకర్‌రావులతో పాటు మరి కొన్ని కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు, ఎంపిటిసి మేరమ్మ, గ్రామప్రముఖులు అంజయ్య, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.




## కల్లూరు తహశీల్దార్‌గా సాంబశివుడు

కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కల్లూరు నూతన తహశీల్దార్‌గా పులి సాంబశివుడు మంగళవారం



బాధ్యతలు చేపట్టారు. సాంబశివుడు మహబూబాబాద్ జిల్లా కె. సముద్రం డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరులో బాధ్యతలు చేపట్టారు. గతంలో కల్లూరు తహశీల్దార్‌గా పనిచేసిన బాబ్జి ప్రసాద్ డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతల్లో ఉన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. మండలంలోని ప్రజలందరికీ కార్యాలయ పని సమయంలో అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కమీషన్ ఆదేశాల మేరకు కల్లూరుకు బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.

## సాగర్ నీటి కోసం రైతుల పడిగాపులు



కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని రైతులు సాగర్ నీటి కోసం కాలువ కట్టపై పడిగాపులు కాస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం సాగర్ వద్ద ఎడమ కాలవకు నీరు విడుదల చేయటంతో పంటలు చేతికొచ్చే దశలో ఎండిపోతుండటంతో ఎంతో ఆశతో నీటి కోసం కాల్వ కట్టపైనే పడిగాపులు కాస్తూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులు అదుగో వస్తున్నాయి... ఇదిగో వస్తున్నాయి... అంటూ ఎంతో ఆశతో సమాధానం చెబుతున్నారు. నీరు ఎంత వస్తున్నవి, ఎంత వస్తున్నవి చెప్పట్లేదని రైతులు తెలుపుతున్నారు. కొన్ని పంటలు చివరి తడి మరి కొన్ని పంటలు తడిపి రక్షించుకుందామనే ఆశతో ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు. మరి కొందరు కాల్వకట్టపై వాహనాలతో భోజనాలు కట్టుకుని రాకపోకలను కొనసాగిస్తూ అక్కడే ఉంటున్నారు. ఏదైనప్పటికి సాగర్ నీరు ఈ పంటలను రక్షించే నా అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు. మరి కొందరు వచ్చే నీటితో నైనా ఇంజన్లతో సైఫన్లతో రక్షించుకుందామని ఎదురుచూపులు చూస్తున్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ



కల్లూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్ మంగళవారం ఉపాధ్యాయులకు ఫేషియల్ రికగ్నైజేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆన్‌లైన్‌లో సమాచారం పొందుపరిచే విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం, చైల్డ్ ఇన్ఫో విద్యార్థుల క్రమబద్దీకరణ, మౌలిక వసతులు, విద్యార్థుల ప్రగతి, పాఠశాల పారిశుద్ధ్యం ఎన్నికలు సమీపించినందున ఆవరణలో రాజకీయ ఫ్లెక్సీలు, నాయకుల బొమ్మలు, రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మెలగాలని, తదితర అంశాపై శిక్షణ జరిగింది. అనంతరం నూతనంగా హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వారిని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నివేదిత, రమణ, ఎల్లారెడ్డి, సుదర్శన్ శర్మ,పవన్, శ్రీనివాస్, పద్మ, ప్రభాకర్‌లతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఆదరించండి

### 6వ రోజు కొండూరు పాద యాత్ర విజయవంతం

సత్తుపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమం కోసం పాటుపడే ఇందిరమ్మ పాలనను ఆదరించాలని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేత కొండూరు సుధాకర్ మంగళవారం 6వ రోజు పాదయాత్రలో గ్రామాలలోని ప్రజలకు వివరించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప ప్రజా పాదయాత్ర 6వ రోజు వేంసూరు, మర్లపాడు, లచ్చన్నగూడెం, తాటాకులగూడెం, లక్ష్మీనారాయణపురం మీదుగా వెంకటాపురానికి చేరుకుంది. పాదయాత్రకు ముందుగా మర్లపాడులోని రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పై గ్రామాలలో జరిగిన పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వారి నుండి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పాలనపట్ల వ్యతిరేకంగా ఉన్నారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పై



గ్రామాలకు చెందిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, మహిళలు కొండూరు సుధాకర్‌కు ముఖ్యమంగా మహిళలు కోలాటలు, నృత్య ప్రదర్శనలు, పూలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో ఆయన వెంట మున్సిపల్ వైస్. చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గొరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, మందపాటి రవీందర్ రెడ్డి, పిల్లి జీవన్ బాబు, కొత్తూరు కోటేశ్వరరావు, వై. సురేష్, మానస నాని, ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వైరా కెవికె శాస్త్రవేత్తల బృందం



తల్లాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో రైతు వేదిక నందు మంగళవారం వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించి, రైతులతో కలిసి వరి, ప్రత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కెవికె వైరా కీటకవిభాగం శాస్త్రవేత్త డాక్టర్ కె. రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో ఆకుముడత బాగా కనిపిస్తుందని నివారణకు పలు సూచనలు, సలహాలు చేశారు. డాక్టర్ జెస్సీ సునీత మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సంబంధిత యాప్‌లు ఫోన్‌లలో ఎలా ఉపయోగించి వ్యవసాయ సంబంధం సలహాలు, సూచనలు ఎలా తెలుసుకోవచ్చో తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్నవల్లి క్లస్టర్ ఏఈఓ నాగేశ్వరరావు, రైతులు ఏవికె. రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, భాస్కరరావు, వర కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించండి

### రాజకీయపార్టీలకు ఆర్డీవో, ఏసీపీ సూచనలు

సత్తుపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్‌సోమవారం నుండి అమలులోకి వచ్చిన దృష్ట్యా ఎన్నికలు పూర్తయ్యే వరకు కేంద్ర ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల ప్రకారం అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు ఎన్నికలు నిబంధనలు తప్పకుండా పాటించాలని కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసిపి రామానుజంలు రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో



ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన దృష్ట్యా వచ్చే నెల 30వ జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు అ య్యేంత వరకు అసెంబ్లీ ఎన్నికల నిబంధనలు పాటించాలని, నిబధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారుల అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినా అట్టి పార్టీల నాయకులపై చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే నెల 30న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా నాయకులు సహకరించాలని కోరారు. ఈసమావేశంలో తహసీ ల్దార్ యోగేశ్వరరావు, సీఐ జె. మోహన్‌బాబు, ఎండీవో జయరామ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె రఫీ, మల్లూరు అంకం రాజు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ళ కృష్ణయ్య, పట్టణ, మండల అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, బీజేపీ ఇంచార్జి నంబూరి రామలింగేశ్వర రావు, పాల కొల్లు శ్రీనివాసరావు, సీపిఐ నాయకులు దందు ఆదినారాయణసీపీఎం, ఎంఎల్ నాయకులు పాల్గొరన్నారు.

## గ్రామాల్లో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ తొలగింపు





*తిరుమలాయపాలెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

కేంద్రం ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు 9వ తేదీన ప్రకటించిన ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రకటించిన ఎప్పటినుండే తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని తహాశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో సుంచు శ్రీనివాస్ పర్యవేక్షణలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్న గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది వివిధ రాజకీయా పార్టీల ప్లెక్సీలు వాల్ రైటింగ్‌లు, పార్టీ జెండాలు అన్నింటిని తొలగించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ.... మండల పరిధిలోని వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నిబంధన ప్రకారం అదికారులకు సహకరించాలని, వచ్చే నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో ఏలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### వల్లభి గ్రామంలో పోస్టాఫీస్ ఖాతాలపై అవగాహన సదస్సు




*ముదిగొండ,అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

ఖమ్మం (డీకే చాటింపు) పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ ఖమ్మం సౌత్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ (ఐపి) బాజీ వేము మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామంలో (డీసీడీపీ) భాగంగా ముదిగొండ మండలం వల్లభి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామంలో పోస్టల్ సూపరింటెండెంట్ (ఎస్టీ) ఆదేశానుసరాం ఐపీవో ఖమ్మం సౌత్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పోస్టాఫీస్ ఖాతాలు, పోస్టాఫీస్ భీమా పథకాలపై ప్రత్యేకంగా అవగహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ఖమ్మం పోస్టల్ ఐపి బాజీ వేము ముఖ్య అతిధిగా హాజరై పోస్టాఫీస్ ఖాతాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోట్ల కృష్ణకుమారి, సెక్రటరీ ఎస్‌కె ఇంతియాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఆయా పథకాలపై పోస్టల్ శాఖాధికారులు గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అనంతరం 65పీవో అండ్ బి అకౌంట్స్, 10తఫాలా జివిత భామాలను, ఓపెన్ చేశారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాలు సద్దినియోగం చేసుకోవాలని పోస్టల్ అదికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐపి బాజీ వేము, ఖమ్మం సౌత్ మెయిల్ ఓవర్‌సీస్ పెరుస నాగేశ్వరరావు, ఎం లక్ష్మణ్, వల్లభి /బీవో) బీపీఎం ఎస్‌కె జెరీనా, ఎబీపీఎం సీహెచ్ సుధాకర్, తోటి బీపీఎంలు, ఎబీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

*భువనగిరి ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్టాన్ ఫర్డ్ ఉమెన్ డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్యము, మానసిక ఆరోగ్య చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె.మారుతీ దేవి మాట్లాడుతూ.. మానసికంగా బలంగా ఉన్నట్లయితే చదువులోనూ, చేసే విధులలోనూ వత్తిడి లేకుండా జీవితంలో రాణించగలుగుతామని, ఆరోగ్యంగా ఉంటామని, ప్రతీ విషయం పట్ల ఒత్తిడి పెంచుకోకుండా తగిన విధంగా సమస్యలను అవగాహనతో పరిష్కరించుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు పరీక్షా సమయంలో అధిక ఒత్తిడికి గురై పరీక్షలలో సరిగ్గా రాయలేకుండా ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారని, తెలిపి మానసిక ఆరోగ్య చట్టం యొక్క పరిధిలను, చట్టం చూపించిన విధులు బాధ్యతలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ, సెక్రటరీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె.మురళీ మోహన్ మాట్లాడుతూ.. మానసిక దివ్యాంగులపై, మానసిక వ్యాధితో బలహీనులైనటువంటి వారిని చూసి హేళన చేయరాదని, ఎవరు సంఘంలో ఎవరైనా తారసపడినప్పుడు ఆసుపత్రికి తరలించాలని, అట్టి వారికి సరియైన వైద్య సదుపాయాన్ని కూడా కల్పించాలని తెలియజేస్తూ చిన్న వయసులో విద్యార్థి దశలో మానసిక రుగ్మతలకు లోను అయ్యివారి యొక్క బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి ఏదేని మానసిక రుగ్మతలు, మానసిక సమస్యలు ఉన్నట్లయితే తక్షణ వైద్య సదుపాయానికై జిల్లా ఆసుపత్రిని సంప్రదించవచ్చని తెలియజేశారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ.. ప్రపంచ మానసిక దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం వేగవంతమైనటువంటి జీవన గమనం అయినందున అందరూ మానసిక ప్రశాంతతో ఆలోచించి తమ సమస్యలను జయించాలని, ఆ సమస్యకు పరిష్కారాన్ని చూసుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు మానసిక ప్రశాంతతను కోల్పోకూడదని తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ యొక్క కళాశాల ద్వారా ఎంతోమంది ఉపాధ్యాయులను, విద్యార్థులను తయారు చేశామని, తమ విద్యార్థులకు చదువుతోపాటు ఇతర చైతన్య, విజ్ఞాన అంశాలపై అవగాహన కల్పిస్తూ వారిని ఒక పరిపూర్ణ విద్యార్థులుగా తయారు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాదులు సరగడ జైపాల్, జి.శంకర్, ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది బాబురావు, హెచ్‌ఆర్‌డి వరప్రసాద్, పిఎల్‌వి కొడాలి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠినచర్యలు: ఎస్సై



*నేలకొండపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్‌లలో వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠినచర్యలు చేపడతామని ఎస్సై బి.సతీష్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు వివిద రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై బి.సతీష్ మాట్లాడుతూ ఎవ్వరైనా ఏరాజకీయ పార్టీకి అనుకూలంగా, ప్రతికూలంగా వాట్సాప్‌లలో పోస్టులు పెట్టరాదని ఆయన చెప్పారు. శాంతిభద్రతలకు ఎవ్వరైనా విఘాతం కల్గిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, కాంగ్రేస్ నాయకులు నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల సిపిఐ సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని నగదు, మద్యం తరలిస్తే కఠిన చర్యలు



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

కేంద్రం ఎన్నికల సంఘం ఎలక్షన్ కోడ్ ప్రకటించిన నేపథ్యంలో ఎస్సై వరాల శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ మంగళవారం చేపట్టారు. ఖమ్మం, వరంగల్ ప్రధాన రహదారిపై వచ్చే ప్రతి వాహనాన్ని ఖమ్మం, వరంగల్ ప్రధాన రహదారిపై దమ్మాయిగూడెం సమీపంలో ఆయన పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. ఎస్సై వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ అనుమతి లేని నగదు, మద్యం భారీ సంఖ్యలో వస్తువులను తరలిస్తే ప్రతిదానికి బిల్లుతో పాటు వెహికల్ నెంబరు డ్రరైవర్‌కి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వాహనదారుల దగ్గర పెట్టుకోవాలని, రూ. 50వేలు నగదుంటే తప్పనిసరిగా రశీదులు ఉండాలని ఆయన తెలిపారు. లేని యెడల నగు సీజ్ చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబందనలను తప్పనిసరిగా పాటించాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్ వెంకటేశ్వర్లు, మల్సూర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు జంగ నర్సయ్య

*మోత్కూరు ప్రభాతవార్త:*

మోత్కూర్ మండల ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు జంగ నర్సయ్య మంగళవారం హైదరాబాద్‌లోని ఎంఎల్ఏ నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎంఎల్ఏ డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరానని నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జంగ నర్సయ్యకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కోసం పని చేసే వారికి, కష్టపడే ప్రతీ కార్యకర్తను గులాబీ జెండా కడుపులో పెట్టీ చూసుకుంటుందని, పార్టీ గెలుపు కోసం శ్రమించే వారికి తన పూర్తి సహకారం అందిస్తానని ఎంఎల్ఏ అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరిన జంగ నర్సయ్యను ఎంఎల్ఏ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా జంగ నర్సయ్యకు అండ దండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, గ్రంధాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించండి

**ఎన్నికల నిబంధనలకు ప్రతి ఒక్కరు లోబడి ఉండాలి**

**సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఈవీఎంల భద్రత**

**రఘునాథపాలెం గిడ్డంగుల్లో కౌటింగ్**

**బెల్ట్‌షాపులు తెరిచే వారిపై కఠిన చర్యలు**

**విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్**



**ఖమ్మం,అక్టోబర్ 10, ప్రభాతవార్త ః** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సోమవారం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. జడ్పీ సమావేశ మంధిరంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్, నిబంధనలను పోలీస్ కమిషనర్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని అన్నారు. నవంబర్ 3వ తేదీ నుండి నామినేషన్లను స్వీకరించనున్నామని, నామినేషన్ల స్వీకరణకు నవంబర్ 10 చివరితేది అని, 13న స్క్రూటిని నిర్వహించనున్నామని తెలిపారు. నవంబర్ 15న నామినేషన్ల ఉపసంహరణకు చివరితేది, నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్, సి-విజిల్‌లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న పొలిటికల్ ఫంక్షనరీల ఫోటోలను 24గంటల్లోగా, ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను, గోడలపై రాతలను 48గంటలలోగా తొలగించాలని, అలాగే ప్రైవేట్ స్థలాల్లో 72గంటల్లోగా తొలగించాలని, ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల ప్రవర్త నియమావళిని ప్రభావంతంగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వార్డులు, ఎస్ఎస్టీ, విఎస్టీ, ఎంసిఎంసి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఇప్పటికే క్రియాశీలకం చేశామన్నారు. నామినేషన్ల స్వీకరణకు 10రోజుల ముందు వరకు అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, మీడియా ప్రతినిదులు, సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఆయా తహాశీల్దార్ కార్యాలయంలోనే నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఖమ్మంలోని సెయింట్ జోసెప్ పాఠశాలలో భద్రత ఉంటుందని, కౌంటింగ్ ప్రక్రియ మండలంలోని జింకల తండా వద్ద ఉన్న గిడ్డంగుల్లో, అదే విధంగా రోడ్ల మండలం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ జరుగుతుందని వెల్లడించారు. అనంతరం పోలిస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవని అన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణం లో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుదని తెలిపారు. ఈ ఎన్నికల నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సామాజిక మాద్యమాల్లో ఎవ్వరు కూడా తప్పుడు, ఫెక్ మేసేజ్‌లను ఫార్వర్డ్ చేయవద్దని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ అదనపు డీసీపీ ప్రసాదరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆ టెండర్ మాదికాదు : ఐటిడిఎ డీఈఈ

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఓ ప్రభుత్వ శాఖ టెండర్ అంశం రాజకీయ అశాంతికి కారణమైందనే వివాదంలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని అశ్వారావుపేట ఐటిడిఎ రామిరెడ్డి ఖండించారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. దినపత్రికలో వచ్చిన వార్తతో పాటు పాటు, బయట కూడా సాగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఆ రహదారి టెండర్ తమ శాఖది కాదని.,మరో కీలక విభాగానిదనే విషయాన్ని గమనించాలన్నారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అశ్వారావుపేట సబ్‌డివిజన్ పరిధిలో ని అశ్వారావుపేట మండలంలో 5 ప్రధాన రహదారులు మంజూరయ్యాయ న్నారు. గడచిన సెప్టెంబర్ మాసంలో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, అదేనెల 3 వతేదీన కాంట్రాక్టర్లు ఎగ్రిమెంట్లు కుదుర్చుకున్నారని చెప్పారు. ఇందులో ఎక్కడా ముందుగా నిర్ధారించుకున్న దానికి విరుద్ధంగా ఈ ప్రాసెస్ జరగలేదని స్పష్టం చేశారు. కొండతోగు రహదారి విషయంలో నాణ్యతా ప్రమాణాలను ఎట్టిపరిస్థితుల్లో పాటించితీరాల్సిందేనని, అవసరమైతే ఇప్పటికే పోసిన తారు పోర్షన్‌లో రీవర్క్ చేయిస్తామన్నారు.

## ప్రతి ఒక్క అధికారి నిబద్ధతో పనిచేయాలి

**-ఎన్నికల అధికారి ఆర్ఓ ఆదర్శ్ సురభి**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కళ్ళు నిబద్ధతతో పని చేయాలని ఎన్నికల అధికారి ఆర్ఓ ఆదర్శ్ సురభి కమిషనర్ మున్సిపల్ కార్యాలయంలో మీటింగ్‌లో అన్నారు. ఏ పార్టీకి సంబంధించిన పోస్టర్స్ అయిన ఫ్లెక్సీస్ అయిన స్టిక్కర్స్ అయిన ప్రభుత్వము సంబంధించిన ఫోటోస్, ఓటింగ్స్, స్టిక్కర్స్ ఏవి లేకుండా ఉండేలా చర్యేలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్, డీఈలు, డిసిపి అండ్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సానిటరీ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి




**- ఎన్నికల విధుల పట్ల సిబ్బంది సమగ్ర, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:**

నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీస్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్, వీడియో సర్వైలెన్స్ టీమ్, వీడియో వ్యూయింగ్ టీమ్, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎన్నికల్లో విధులు కేటాయించిన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరగాలని చెప్పారు. ఎన్నికల విధుల పట్ల సిబ్బంది సమగ్ర, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున పటిష్ట పర్యవేక్షణ జరగాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 1950, సీ విజిల్ యాప్‌కు వచ్చిన ఫిర్యాదుల ధరఖాస్తులు తక్షణ విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో సిబ్బందికి ఎన్నికల విధులు నిర్వహణ పట్ల సమగ్ర అవగాహనకు నిరంతరం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కమ్యూనికేషన్, ట్రాన్స్‌పోర్టు ప్రణాళిక తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా రూట్ మ్యాపులు తయారు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల విధులు చాలా ప్రధానమైందని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను మ్యాపింగ్ చేయాలని, జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్‌చైర్లు లాంటి మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణ చేయాలని అన్నారు. తాను పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తానని ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహణ పట్ల నిబద్ధత, అంకిత భావం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరిగినా ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపులు లేవని, ప్రతీ ఒక్కరూ ఎన్నికల విధుల్లో భాగస్వాములు కావాలని చెప్పారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో పటిష్ట పర్యవేక్షణ ఉండాలని అన్నారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని, ఏదేని సమస్య వస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని అన్నారు. లైసెన్సు కలిగిన పిస్టల్స్‌ను పోలీస్ శాఖకు సరెండర్ చేయాలని, సరెండర్ చేయని పక్షంలో లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లుకు అనుమతి లేదని చెప్పారు. నగదుతో రవాణా చేసే వ్యక్తులు తగిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని, సీజ్ చేయబడిన నగదు విడుదలకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఉంటుందని, పరిశీలన తదుపరి విడుదల చేస్తామని ఆయన చెప్పారు. రూ.10 లక్షలు దాటితే ఆదాయపు పన్ను అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలలో వచ్చే వార్తలపై పర్యవేక్షణ ఉంటుందని తప్పుడు సమాచారం పోస్టు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సభలు, సమావేశాలు, మైక్, ర్యాలీల కోసం సువిధ యాప్ ద్వారా అనుమతులు కోసం ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మదుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, అన్ని డివిజన్ల డీఎస్పీలు, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

